

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 06-02-2025 | సంపుటి - 21 | సంచిక -289 | రూ : 4 | పేజీలు: 8



# వాల్తేరు స్థానంలో విశాఖ డివిజన్

- నాలుగు డివిజన్లతో దక్షిణ కోస్తా రైల్వే జోన్
- విశాఖపట్నం డివిజన్ పరిధిలోకి 410 కి.మీ.
- రాయగడ పరిధిలోకి 680 కి.మీ.
- రాయచూరు-వాడి, విష్ణుపురం-పగడిపల్లి, జన్‌పహాడ్ సెక్షన్లు సికింద్రాబాద్ కిందకు..
- విజయవాడ డివిజన్‌లోకి కొండపల్లి-మోటుమర్రి సెక్షన్
- ముసాయిదా డీపీఆర్ సిద్ధం చేయాలని రైల్వేశాఖ ఆదేశాలు
- ఫలించిన కూటమి ప్రభుత్వ కృషి

విశాఖపట్నం : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కృషి ఫలించింది. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వాల్తేరు డివిజన్‌ను పూర్తిగా లేకుండా చేయడం సరికాదంటూ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంతో.. తాజాగా విశాఖపట్నం డివిజన్ ఏర్పాటుకు రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు కొత్త జోన్‌లో విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు మాత్రమే ఉండేలా డీపీఆర్ సిద్ధమవుతోంది. తాజా నిర్ణయంతో ఇందులో విశాఖపట్నం డివిజన్ కూడా చేరనుంది. ఈ మేరకు ముసాయిదా డీపీఆర్ సిద్ధం చేయాలని జోన్ ప్రత్యేక అధికారి (ఓఎస్‌డీ)కి ఆదేశాలు అందాయి. తుది డీపీఆర్‌పై బోర్డు ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. దాదాపు డ్రాఫ్ట్ డీపీఆరే ఖరారయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

**విశాఖపట్నం డివిజన్ పరిధి ఇలా..**

వాల్తేరు డివిజన్‌లో ఉన్న ఒడిశా రాష్ట్ర పరిధిలోని ప్రాంతానికి రాయగడ కేంద్రంగా ఇప్పటికే కొత్త డివిజన్ ఏర్పాటు చేశారు. మిగిలిన భాగమంతా విజయవాడ డివిజన్ పరిధిలోకి వచ్చేలా డీపీఆర్ సిద్ధం చేస్తూ వచ్చారు. తాజాగా పలాసవిశాఖపట్నం దువ్వాడ, కూనేరువిజయనగరంనౌపడ పర్లాఖెముండి, **తరువాయి 2లో**

# ఇది నా మహద్భాగ్యం

- త్రివేణీసంగమంలో పుణ్యస్నానం చేసిన ప్రధాని



మహాకుంభ్ నగర్ (యూపీ): మహా కుంభమేళాకు వచ్చి పవిత్ర త్రివేణీసంగమంలో పూజలు, పుణ్యస్నానం చేయడం తనకు దక్కిన మహద్భాగ్యంగా ప్రధాని మోదీ తెలిపారు. బుధవారం ఇక్కడికి విచ్చేసిన ప్రధాని రుద్రాక్షలు చేతబూని త్రివేణీసంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. కాషాయ రంగు జెర్సీ, నీలం రంగు ప్యాంటు ధరించి వేద మంత్రోచ్చారణల నడుమ గంగానదికి హారతి ఇచ్చి, పూజలు చేశారు. ఉదయం 10.30 గంటలకు ప్రయాగ్‌రాజ్ విమానాశ్రయంలో దిగిన మోదీ అక్కడి నుంచి హెలికాప్టరులో అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెంట రాగా, ఘాట్ నుంచి మోటార్ బోటులో **తరువాయి 2లో**

# టెట్‌లో 83,711 మంది ఉత్తీర్ణత

- పేపర్-1లో 59.48%.. పేపర్-2లో 31.21%
- ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ




హైదరాబాద్: రాష్ట్రంలో గత నెలలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్ 2024 రెండో విడత)లో రెండు పేపర్లు కలిపి 83,711 మంది ఉత్తీర్ణత సాధించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల **తరువాయి 2లో**

## 17 లక్షల మంది ఖాతాల్లో

# రైతుభరోసా జమ



- ఎకరం వరకు నిధులు
- సీఎం ఆదేశాలతో విడుదల
- నిర్ణీత కాలవ్యవధిలో అందరికీ చెల్లిస్తాం : మంత్రి తుమ్మల

హైదరాబాద్: రైతుభరోసా పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఎకరం వరకు సాగులో ఉన్న భూములకు బుధవారం నిధులు విడుదలయ్యాయి. 17.03 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గణతంత్ర దినోత్సవం రోజున పథకం ప్రారంభం కాగా మొదటి విడత కింద జనవరి 27న నిధులు జమ అయ్యాయి. రెండో విడత కింద రాష్ట్రవ్యాప్తంగా ఎకరం వరకు సాగు భూములకు నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఆదేశించారు. దీంతో ఆయా రైతుల ఖాతాల్లో వ్యవసాయ అధికారులు నిధులు జమ చేశారు. అత్యధికంగా నల్గొండ **తరువాయి 2లో**

## త్రిషకు ముఖ్యమంత్రి రూ.కోటి నజరానా


2లో

## 104 మందిని తీసుకొచ్చిన

# అమెరికా విమానం

- అమృత్‌సర్‌లో ల్యాండింగ్

అమృత్‌సర్: భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం అమృత్‌సర్‌కు చేరుకుంది. మధ్యాహ్నం 1.55 గంటలకు శ్రీ గురు రాందాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సీ17 గ్లోబ్‌మాస్టర్ విమానం దిగింది. ఇందులో అమెరికా వెనక్కి పంపిన వారిలో 33 మంది చొప్పున హరియాణా, గుజరాత్‌ల నుంచి, **తరువాయి 2లో**





## ద.మ. రైల్వేజోన్‌లో

# ఇక మూడు డివిజన్లు

- హైదరాబాద్, సికింద్రాబాద్, నాందేడ్..
- 4 డివిజన్లతో విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్
- డివిజన్ల మార్పులు, చేర్పులతో డీపీఆర్ సిద్ధం చేయాలన్న రైల్వేబోర్డు

హైదరాబాద్: ఏపీలోని విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటు కానుండటంతో ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత దక్షిణ మధ్య రైల్వేజోన్‌లో మూడు రైల్వే డివిజన్లు (హైదరాబాద్, సికింద్రాబాద్, నాందేడ్) మిగులుతాయి. ప్రస్తుతం ద.మ. రైల్వేజోన్‌లో 6 డివిజన్లు ఉండగా ఏపీలో కొత్త జోన్ ఏర్పాటు అనంతరం ఇక 3 డివిజన్లు ఉంటాయి. ద.మ.రైల్వేలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు కొత్త దక్షిణ కోస్తా జోన్‌లోకి వెళతాయి. కొత్త జోన్‌లో ఈ మూడింటితో పాటు విశాఖపట్నం డివిజన్‌ను నూతనంగా ఏర్పాటు చేసేందుకు రైల్వేశాఖ నిర్ణయించింది. ఈ మేరకు దక్షిణ కోస్తా **తరువాయి 2లో**

# గాజాను.. సొంతం చేసుకుంటాం

- నెతన్యాహు సమక్షంలో ట్రంప్ ప్రకటన!
- ఖండించిన ప్రపంచ దేశాలు

వాషింగ్టన్, న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన ప్రకటన చేశారు. యుద్ధ కల్లోలిత గాజా స్ట్రిప్‌ను తాము స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇజ్రాయెల్, గాజా యుద్ధం తాజా పరిస్థితిపై చర్చించడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మంగళవారం ట్రంప్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఇద్దరూ శ్వేతసౌధంలో సంయుక్తంగా విలేకరులతో మాట్లాడారు. గాజాలో ఉన్న దాదాపు 20 లక్షల మంది పాలస్తీనా వాసులంతా పశ్చిమాసియాలోని వేరే ఏదైనా ప్రాంతానికి వెళ్లి శాశ్వతంగా స్థిరపడితే గాజా ప్రాంతానికి **తరువాయి 2లో**



## ప్రిన్స్ ఆగాఖాన్

# అస్తమయం

- దాతృత్వ సంస్థల ద్వారా ప్రపంచవ్యాప్తంగా సేవలు
- వందల సంఖ్యలో ఆసుపత్రులు, విద్యా సంస్థల నిర్మాణం, నిర్వహణ
- వర్ధమాన దేశాల్లో సామాజిక, ఆర్థికాభివృద్ధికి కృషి
- విద్యాదాత మృతికి ప్రధాని మోదీ, ప్రపంచ నేతలు, సీఎం రేవంత్ సంతాపం

2లో



# వాల్తేరు స్థానంలో విశాఖ డివిజన్

(మొదటిపేజీ తరువాయి)

బొబ్బిలిసాలూరు, సింహాచలంనార్త్ దువ్వాడ బైపాస్, వడ్లపూడిదువ్వాడ, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ జగ్గయ్యపాలెం సెక్షన్లు కలిపి మొత్తం 410 కి.మీ.తో విశాఖపట్నం డివిజన్ కొత్తగా ఏర్పాటు చేయనున్నారు.

కొత్తవలసబచేలి/కిరండోల్, కూనేరు తెరువలి, సింగ్‌పూర్‌రోడ్ కోరాపుట్, పర్లాఖెముండిగుణుపూర్ సెక్షన్లు కలిపి 680 కి.మీ. రాయగడ డివిజన్ పరిధిలోకి వెళ్తాయి. ఈ డివిజన్ తూర్పు కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి వెళ్తుంది.

**కొత్త జోన్‌లో నాలుగు డివిజన్లు**

మొన్నటి వరకు విశాఖ కేంద్రంగా ఉండే దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు మాత్రమే ఉంటాయని రైల్వే శాఖ పేర్కొంది. తాజాగా విశాఖపట్నం డివిజన్‌తో కలిపి నాలుగు డివిజన్లు ఉంటాయి.

సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు ఉంటాయి.

తూర్పు కోస్తా రైల్వే జోన్‌లోకి ఖుర్దారోడ్, సంబల్‌పూర్, రాయగడ డివిజన్లు వస్తాయి.

**250 కి.మీ. పోయే.. 46 కి.మీ. వచ్చే**

దక్షిణ కోస్తా రైల్వే జోన్ నుంచి 250 కిలోమీటర్లను దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు బదలాయిస్తున్నారు. అలాగే దక్షిణ మధ్య జోన్‌లోని 46 కి.మీ. దక్షిణ కోస్తా జోన్‌కు తీసుకొస్తున్నారు.

ఇందులో గుంతకల్లు డివిజన్‌లోని రాయచూరువాడి మధ్య 108 కి.మీ. సెక్షన్‌ను దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్‌కు బదలాయించనున్నారు. దక్షిణ మధ్య, దక్షిణ కోస్తా, మధ్య రైల్వే జోన్లకు ఇంటర్‌ఛేంజ్ పాయింట్‌గా.. వాడి సెక్షన్ ఉంది. సికింద్రాబాద్ డివిజన్ నుంచి రాయచూరువాడి సెక్షన్‌లో ఉన్న యడ్లపూర్, ఎర్మరాస్ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు పెద్ద ఎత్తున బొగ్గు రవాణా చేస్తుంటారు. దీంతో ఈ సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్‌కు బదలాయించారు.

ఏపీ తెలంగాణ పరిధిలోని విష్ణుపురం పగడిపల్లి, విష్ణుపురం జన్‌పహాడ్ మార్గాల్లోని 142 కి.మీ. ఇప్పటి వరకు గుంటూరు డివిజన్ పరిధిలో ఉండేవి. సింగరేణి బొగ్గు గనుల నుంచి విష్ణుపురం మీదుగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గు రవాణాకు ఈ మార్గాలను వినియోగిస్తున్నారు. దీంతో వీటిని సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి మారుస్తున్నారు.

విజయవాడ శివారులోని కొండపల్లి మోటుమర్రి సెక్షన్ 46 కి.మీ. ఇప్పటి వరకు సికింద్రాబాద్ డివిజన్‌లో ఉండేవి. నార్ల తాతారావు విద్యుత్ కేంద్రం, రాయనపాడు వర్క్‌షాప్‌లు దక్షిణ మధ్య, దక్షిణ కోస్తా రైల్వే జోన్ల సరిహద్దులో ఉండగా, వీటిని పూర్తిగా దక్షిణ కోస్తా జోన్‌లోకి తెచ్చేందుకు వీలుగా ఆ 46 కి.మీ.లు విజయవాడ డివిజన్‌లోకి బదలాయిస్తున్నారు.

**మార్పుచేర్పులతో డీపీఆర్**

తాజా ఆదేశాలతో విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలో మార్పుచేర్పులు చేయనున్నారు. విశాఖపట్నంలో జోన్ కార్యాలయాల నిర్మాణానికి ప్రధాని మోదీ గత నెలలో శంకుస్థాపన చేశారు. ఇప్పుడు డీపీఆర్ సిద్ధమైతే.. పూర్తిస్థాయిలో దీని పరిధిలోకి ఎంత లైన్ కి.మీ.లు, ఎంత ట్రాక్ కి.మీ. వస్తుంది, ఏయే స్టేషన్లు ఉంటాయనే వివరాలన్నీ ఉండనున్నాయి. దీని ఆధారంగా సిబ్బంది కేటాయింపు, తదితరాలపై నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇప్పటి వరకు వాల్తేరు డివిజన్‌కు ఉన్న డీఆర్‌ఎం.. ఇకపై విశాఖపట్నం డివిజన్ డీఆర్‌ఎం అవుతారు. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు త్వరలో జనరల్ మేనేజర్ నియమించనున్నట్లు తెలుస్తోంది.

**ఆదాయం తెచ్చే కేకే లైన్ పోయే..**

ఇప్పటి వరకు వాల్తేరు డివిజన్‌కు సరకు రవాణా ద్వారా ఏటా వచ్చే రూ.10 వేల కోట్ల రాబడిలో దాదాపు సగం విశాఖపట్నం కిరండోల్ మార్గంలోని ఇనుప ఖనిజ రవాణా ద్వారా వస్తోంది. బచేలి/కిరండోల్ నుంచి ఇనుప ఖనిజం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, నౌకాశ్రయానికి గూడ్స్ రైళ్లలో రవాణా చేస్తుంటారు. ఈ మార్గం ఏపీతోపాటు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల పరిధిలో ఉంది. ఇలాంటి కీలకమైన మార్గంలో కొత్తవలస నుంచి బచేలి/కిరండోల్ వరకు ఉన్న సెక్షన్‌ను రాయగడ డివిజన్‌కు బదలాయించారు. దీనివల్ల కొత్తగా ఏర్పాటవుతున్న విశాఖపట్నం డివిజన్ భారీగా ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది.

**జోన్ కల సాకారమవుతోంది ఇలా..**

విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని దశాబ్దాలుగా డిమాండ్ ఉంది. 2014లో రాష్ట్ర విభజన సమయంలో ఈ జోన్ ఏర్పాటు చేయనున్నట్లు విభజన హామీల్లో పేర్కొన్నారు. అయిదేళ్లపాటు అప్పటి కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఫిబ్రవరి 27న విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అయితే ఇందులో వాల్తేరు డివిజన్ తొలగించేలా తర్వాత ప్రతిపాదన సిద్ధం చేశారు. ఈ మేరకు డీపీఆర్ సిద్ధమవుతోంది. గత నెల 8న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోన్ కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తాజాగా ఈ జోన్‌కు సరిహద్దులతో సహా మార్పుచేర్పులతో డ్రాఫ్ట్ డీపీఆర్ రూపొందించాలని ఆదేశాలు రావడంతో.. త్వరలోనే విశాఖ జోన్ కార్యరూపం దాల్చనుంది.

# ప్రిన్స్ ఆగాఖాన్ అస్తమయం

ప్యారిస్: వివిధ దేశాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికంగా ఊతమందించిన వదాన్యునిగా.. ప్రపంచంలోని అత్యంత ధనికుల్లో ఒకరిగా ప్రసిద్ధి పొందిన ప్రిన్స్ ఆగాఖాన్ (88) కన్నుమూశారు. ఆగాఖాన్ అసలు పేరు ప్రిన్స్ కరీం అల్ హుసేనీ. ''షియా ఇస్మాయిలీ ముస్లింల 49వ అనువంశిక ఇమామ్(ఆధ్యాత్మిక గురువు) అయిన ప్రిన్స్ కరీం అల్ హుసేనీ పోర్చుగల్‌లోని లిస్బన్‌లో తన కుటుంబ సభ్యుల మధ్య మంగళవారం తుది శ్వాస విడిచారు'' అని ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ ప్రకటించింది. ఆయన అంత్యక్రియలు ఎప్పుడు నిర్వహిస్తారన్నది త్వరలో వెల్లడిస్తారు. ఆగా ఖాన్‌కు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, పలువురు మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారు. ప్రిన్స్ ఆగాఖాన్ తన వీలునామాలో పేర్కొన్న విధంగా ఆయన కుమారుడు రహీమ్ అల్ హుసేనీని ఆధ్యాత్మిక వారసునిగా ప్రకటించారు. అల్ హుసేనీ షియా ఇస్మాయిలీ ముస్లింల తదుపరి ఇమామ్‌గా వ్యవహరిస్తారు. ఆయనను 'అయిదో ఆగాఖాన్' అని పిలుస్తారు.

**ఎల్లలెరుగని సేవా నిరతి**

నాలుగో ఆగాఖాన్‌గా ప్రసిద్ధుడైన ప్రిన్స్ కరీం అల్ హుసేనీ తన తాత అయిన మూడో ఆగాఖాన్ మరణానంతరం 20 ఏళ్ల వయసులో ఇస్మాయిలీల ఇమామ్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా నిరుపేదల అభ్యున్నతికి పలు దాతృత్వ సంస్థల ద్వారా విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆగాఖాన్ ఇస్లామ్‌కు దయ, సహనం, మానవ గౌరవాలే ప్రాతిపదిక అని చాటారు. ఆయన స్థాపించిన ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ (ఏకేడీఎన్) ప్రపంచవ్యాప్తంగా అనేక వర్ధమాన దేశాల్లో వందల సంఖ్యలో వైద్యశాలలు, విద్యాలయాలు నిర్మించి, నిర్వహిస్తోంది. సాంస్కృతిక కార్యకలాపాలు చేపడుతోంది. ఈ నెట్‌వర్క్ ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి విపత్తుల సహాయ పనుల్లో విస్తృతంగా పాలు పంచుకోవడం ద్వారా ఖ్యాతి గడించింది. ఏటా లక్షల డాలర్ల వ్యయంతో పేద ప్రజలకు వివిధ సేవలు అందిస్తోంది. మనదేశంలో సామాజికాభివృద్ధికి ఏకేడీఎన్ అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2015లో ఆగాఖాన్‌కు రెండో అత్యున్నత పౌరపురస్కారం 'పద్మవిభూషణ్'ను ప్రదానం చేసింది. మరెన్నో అవార్డులు, ప్రశంసలు ఆగాఖాన్ కీర్తికిరీటంలో చేరాయి.

**మహమ్మద్ ప్రవక్త వారసత్వం**

ఇస్మాయిలీ ముస్లింలు ఆగాఖాన్‌ను మహమ్మద్ ప్రవక్తకు వారసునిగా భావిస్తారు. ప్రపంచ దేశాలు ఆయనకు ఒక దేశాధినేత స్థాయిని కల్పించాయి. ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా పేరుగడించిన ఆగాఖాన్ సంపదకు మూలం ఇస్మాయిలీ ముస్లింలు ఆయనకు విధిగా అందించే విరాళాలే. ప్రతి ఇస్మాయిలీ ముస్లిం ఏటా తన ఆదాయంలో దాదాపు 12.5 శాతం వరకూ ఆగాఖాన్‌కు చెల్లిస్తాడు. అలా చెల్లించడం తన మతపరమైన విధిగా భావిస్తాడు. ఆగాఖాన్ 13 బిలియన్ డాలర్ల సంపదకు అధిపతి అని ఫోర్బ్స్ ప్రకటించింది. అత్యంత ధనికునిగా పేరుగడించిన ఆగాఖాన్ విలాసవంతమైన రాచరిక జీవితం గడిపారు. బహామాస్‌లో ఒక ప్రైవేటు దీవి, ఒక సూపర్ యాట్ విలాస నౌక, ఒక ప్రైవేట్ జెట్ ఆయన సొంతం. ఆగాఖాన్ స్థాపించిన ఆగాఖాన్ ఫండ్ ఫర్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ అనేక దాతృత్వ, వాణిజ్య సంస్థల సమాగమం.

**బ్రిటన్ రాజ కుటుంబంతో స్నేహం**

ప్రిన్స్ ఆగాఖాన్‌కు బ్రిటన్ రాజకుటుంబీకులతో వ్యక్తిగత స్నేహం ఉంది. దివంగత ఎలిజబెత్ రాణి 2, ఆమె కుమారుడు, ప్రస్తుత బ్రిటన్ రాజు చార్లెస్‌తో ఆగాఖాన్‌కు దగ్గర సంబంధాలు ఉండేవి.

- **ఆగాఖాన్ జీవితం సేవకు అంకితం: ప్రధాని మోదీ**

ఆగాఖాన్ మరణంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన తన జీవితాన్ని సేవకు, ఆధ్యాత్మికతకు అంకితమిచ్చిన దార్శనికుడని ప్రధాని తన 'ఎక్స్' పోస్టులో పేర్కొన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారికత మొదలైన రంగాల్లో ఆయన చేసిన సేవ మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రధాని అన్నారు. ''ఆయన కుటుంబ సభ్యులకు, లక్షలాదిగా ఉన్న ఆయన అనుయాయులకు, అభిమానులకు నా సంతాపం తెలియజేస్తున్నాను'' అని మోదీ పేర్కొన్నారు.

**రాహుల్ సంతాపం**

ప్రిన్స్ కరీం ఆగాఖాన్ మరణం తనకు తీవ్ర ఆవేదన కలిగించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, ఇస్మాయిలీ ముస్లింలకు, ఆయన అనుయాయులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను అని రాహుల్ అన్నారు.

**ప్రపంచ దేశాధినేతల విచారం**

ఆగాఖాన్ తన జీవిత కాలంలో ప్రపంచ యవనికపై కీలక పాత్ర పోషించారు. ఆయన మరణం పట్ల పలువురు దేశాధినేతలు సంతాపం ప్రకటించారు. బ్రిటన్ రాజు చార్లెస్, ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తదితరులు సంతాపం ప్రకటించారు. ''ఆగాఖాన్ శాంతి, సహనం, దయాగుణాల కలబోత''అని ఆంటోనియో గుటెరెస్ కొనియాడారు.

**సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం**

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచ ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు, పద్మవిభూషణ్ గ్రహీత ఆగాఖాన్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. ఆగాఖాన్ నెట్‌వర్క్ ద్వారా వివిధ దేశాల్లో ఆస్పత్రులు, విద్యా, సాంస్కృతిక సంస్థలను నెలకొల్పి మానవాళికి సేవలందించారని కొనియాడారు. వారి వారసులు, కుటుంబసభ్యులు, అనుచరులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**హైదరాబాద్‌లో 'ఆగాఖాన్' సేవలు**

గోషామహల్, న్యూస్‌టుడే: బిలియనీర్, ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్(88) కన్నుమూశారు. ఆయన సేవలు హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. నాంపల్లి స్టేషన్ రోడ్డులోని పాత కలెక్టరేట్ పక్కనే ఉన్న డైమండ్ జూబ్లీ ఉన్నత పాఠశాలతో పాటు ఆగాఖాన్ హెల్త్‌సెంటర్లు పని చేస్తున్నాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఆగాఖాన్ అకాడమీ కేంద్రంగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఆగాఖాన్ ట్రస్టు సేవలు అందిస్తోంది. ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ కింద ఈ సేవలు అందిస్తుండటం విశేషం. కొంపల్లిలో ఆగాఖాన్ రెసిడెన్షియల్ హాస్టల్ నెలకొల్పారు. పేదలు, అనాథలకు ఆశ్రయం కల్పిస్తూ విద్యను అందిస్తుండటం ఇక్కడి ప్రత్యేకత. ఆగాఖాన్ హెల్త్ సెంటర్లో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారు. ఆగాఖాన్ కుమార్తెలు, కుమారుడు ఇక్కడి సేవా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు అప్పుడప్పుడూ వస్తుంటారని డైమండ్ జూబ్లీ స్కూల్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

# ద.మ. రైల్వేజోన్‌లో ఇక మూడు డివిజన్లు

(మొదటిపేజీ తరువాయి)

రైల్వే జోన్ పరిధి, సరిహద్దులతో సవరించిన డీపీఆర్ సిద్ధం చేయాలని రైల్వే బోర్డు ఆదేశించింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ ప్రత్యేక అధికారి (ఓఎస్‌డీ)కి జనవరిలో ఆదేశాలు వెళ్లాయి.

**ద.మ. రైల్వే పరిధిలో..**

ఆంధ్రప్రదేశ్‌తెలంగాణ పరిధిలోని విష్ణుపురంపగిడిపల్లి, విష్ణుపురం జాన్‌పహాడ్ మార్గాల్లోని 142 కి.మీ. మార్గం ఇప్పటివరకు గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ఉంది. ఈ మార్గాన్ని ఇప్పుడు సికింద్రాబాద్ డివిజన్‌లోకి బదలాయించనున్నారు. సింగరేణి బొగ్గు గనుల నుంచి విష్ణుపురం మీదుగా యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రానికి బొగ్గు రవాణాకు ఈ మార్గాన్ని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ లైన్‌ని సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోకి మారుస్తున్నారు.

ఇప్పటివరకు గుంతకల్లు డివిజన్‌లో ఉన్న రాయచూరువాడి మధ్య 108 కి.మీ. సెక్షన్‌ను ద.మ.రైల్వే పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్‌కు బదలాయిస్తారు. దక్షిణ మధ్య, దక్షిణ కోస్తా, మధ్య రైల్వే.. ఈ మూడు జోన్లకు ఇంటర్ ఛేంజ్ పాయింట్‌గా వాడి సెక్షన్ ఉంది. సికింద్రాబాద్ డివిజన్ నుంచి రాయచూరువాడి సెక్షన్‌లో ఉన్న యడ్లపూర్, ఎర్మరాస్ థర్మల్ విద్యుత్కేంద్రాలకు పెద్దఎత్తున బొగ్గు రవాణా చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఈ సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్‌కు బదలాయిస్తున్నారు.

**దక్షిణ కోస్తా జోన్‌లో..**

ఇంతవరకు మోటుమర్రి నుంచి విజయవాడకు శివారు ప్రాంతమైన కొండపల్లి వరకు 46 కి.మీ. సెక్షన్ సికింద్రాబాద్ డివిజన్‌లో ఉంది. ఈ సెక్షన్‌ను విజయవాడ డివిజన్‌లోకి బదలాయించనున్నారు. ఎన్.తాతారావు విద్యుత్కేంద్రం, రాయనపాడు వర్క్‌షాప్‌లు దక్షిణ మధ్య, దక్షిణ కోస్తా రైల్వే జోన్ల సరిహద్దులో ఉన్నాయి. వీటిని మొత్తంగా దక్షిణ కోస్తా జోన్‌లోకి తెచ్చేందుకు వీలుగా 46 కి.మీ. మార్గాన్ని విజయవాడ డివిజన్‌లోకి బదలాయించనున్నారు.

**కొత్తగా విశాఖపట్నం డివిజన్..**

వాల్తేరు రైల్వే డివిజన్‌లో ఉన్న ఒడిశా రాష్ట్ర పరిధిలోని ప్రాంతానికి రాయగడ కేంద్రంగా ఇప్పటికే కొత్త రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేశారు. దీంతో మిగిలిన భాగమంతా విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోకి వచ్చేలా డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు.

## ఇది నా మహద్భాగ్యం

(మొదటిపేజీ తరువాయి)

మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి వెళ్లారు. 90 నిమిషాల తన పర్యటన అనుభూతిని ప్రధాని 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. ''మహాకుంభ్‌లో పాల్గొనడం ఓ ఆశీర్వాదంగా భావిస్తున్నా. నా మనసంతా దైవికభావనలతో నిండిపోయింది. ఆ గంగమ్మ దేశవాసులందరికీ సుఖ శాంతులు ఇవ్వాలి. హర్ హర్ గంగే'' అని ఆయన వ్యాఖ్యానించారు.

## 104 మందిని తీసుకొచ్చిన అమెరికా విమానం

(మొదటిపేజీ తరువాయి)

30 మంది పంజాబ్ నుంచి, ముగ్గురేసి చొప్పున మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌ల నుంచి, ఇద్దరు చండీగఢ్ నుంచి ఉన్నారు. అమృత్‌సర్‌కు తీసుకొచ్చిన వారిలో 19 మంది మహిళలు, 13 మంది మైనర్లు ఉన్నారు. విమానాశ్రయం బయట పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అమృత్‌సర్‌కు చేరుకున్న అక్రమ వలసదారులను పోలీసులు తనిఖీ చేసి, వారి వివరాలను పరిశీలించాక ఇళ్లకు పంపారు. వారిలో ఎవరికైనా నేర చరిత్ర ఉందా అనీ పోలీసులు ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం వారిని స్వీకరిస్తుందని, ఇందులో భాగంగా విమానాశ్రయంలో కౌంటర్లు ఏర్పాటు చేశామని పంజాబ్ డీజీపీ గౌరవ్ యాదవ్ అంతకుముందు తెలిపారు. పంజాబ్‌లోని కపుర్తల, అమృత్‌సర్, పటియాలా, జలంధర్, హోశియార్‌పుర్, లుధియానా, ఎస్‌బీఎస్ నగర్, గుర్దాస్‌పుర్, తరన్ తరన్, సంగ్రూర్, ఎస్‌ఏఎస్ నగర్, ఫతేగఢ్ సాహిబ్‌కు చెందిన వారు అమృత్‌సర్‌కు వచ్చిన వారిలో ఉన్నారు.

**చేతులకు సంకెళ్లు దురదృష్టకరం: కాంగ్రెస్**

అమెరికా నుంచి వెనక్కి పంపేటప్పుడు భారతీయ అక్రమ వలసదారుల చేతులకు సంకెళ్లు వేయడం దురదృష్టకరమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఈ సంఘటన పట్ల ఒక భారతీయుడిగా తీవ్ర ఆవేదన చెందుతున్నానని ఆ పార్టీ మీడియా, ప్రచార సెల్ అధిపతి పవన్ ఖేడా తెలిపారు.

## టెట్‌లో 83,711 మంది ఉత్తీర్ణత

(మొదటిపేజీ తరువాయి)

విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి బుధవారం సాయంత్రం సచివాలయంలో టెట్ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా 2,05,278 మంది పరీక్ష రాశారు. రెండు పేపర్లలో సగటున 40.78 శాతం మంది కనీస మార్కులు సాధించి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులకు పోటీ పడేందుకు అర్హత సాధించారు. ప్రాథమిక పాఠశాలల్లో బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) ఉద్యోగాలకు అర్హత పొందేందుకు పేపర్ 1, ఉన్నత పాఠశాలల్లో (610 తరగతులు) బోధనకు పేపర్ 2 పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పేపర్ 2లో గణితం, సైన్స్; సాంఘికశాస్త్రం రెండు వేర్వేరు పేపర్లు ఉంటాయి. ఒకసారి పాసైతే ఆ స్కోర్‌కు జీవితకాలం గుర్తింపు ఉంటుంది. టెట్‌లో వచ్చిన మార్కులకు డీఎస్సీలో 20 శాతం వెయిటేజీ ఇస్తారు. అందుకోసమే మార్కులు పెంచుకునేందుకు అభ్యర్థులు అధిక శాతం మళ్లీ మళ్లీ పరీక్ష రాస్తుంటారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి ఎం.హరిత, ఎస్‌సీఈఆర్‌టీ సంచాలకుడు రమేష్, ఎస్‌సీఈఆర్‌టీ ఆచార్యురాలు రేవతిరెడ్డి పాల్గొన్నారు. టెట్ ఫలితాలతో నేరుగా ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేనందున ఎన్నికల సంఘం అనుమతితో ఫలితాలను విడుదల చేసినట్లు తెలుస్తోంది.

## 17 లక్షల మంది ఖాతాల్లో రైతుభరోసా జమ

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో 1.55 లక్షల మందికి, ఆ తర్వాత సిద్దిపేటలో 1.20 లక్షల మందికి, మెదక్‌లో 1.15 లక్షల మందికి, సంగారెడ్డిలో 1.15 లక్షల మందికి, కామారెడ్డిలో 1.09 లక్షల మందికి, ఖమ్మంలో 1.04 లక్షల మందికి జమ అయ్యాయి.

- **ఇప్పటివరకు 21,45,330 మంది ఖాతాల్లో రూ.1,126.54 కోట్లు: మంత్రి తుమ్మల**

రైతుభరోసా పథకాన్ని ప్రారంభించిన అనంతరం జనవరి 27 నుంచి బుధవారం వరకు మొత్తం 21,45,330 మంది రైతుల ఖాతాల్లో రూ.1,126.54 కోట్లు జమ చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకిచ్చిన మాట ప్రకారం రైతుభరోసా నిధులను నిర్ణీత కాలవ్యవధిలో అందరికీ చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, మిగిలిన నిధులను త్వరలోనే విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రైతుబంధుకు రూ.7,625 కోట్లు, రుణమాఫీకి రూ.20,616.89 కోట్లు, రైతు బీమాకు రూ.3,000 కోట్ల చొప్పున విడుదల చేసినట్లు వివరించారు.

- **రూ.406 కోట్లతో సోయాబీన్, పెసర, కంది కొనుగోళ్లు**

రూ.406.24 కోట్లతో సోయాబీన్, పెసర, కంది పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని తుమ్మల తెలిపారు. వరి ధాన్యాన్ని యాసంగిలో రూ.10,547 కోట్లతో 48.06 లక్షల టన్నులు, వానాకాలంలో రూ.12,178.97 కోట్లతో 52.51 లక్షల టన్నులు కొనుగోలు చేశామని వివరించారు. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ కింద రూ.1,154 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. ఈ యాసంగికి కూడా సన్నాలకు బోనస్ చెల్లింపు కొనసాగిస్తామని తెలిపారు.

- **పత్తి సేకరణకు మరింత గడువు ఇవ్వాలి**

తెలంగాణలో పత్తి పంటను పూర్తిగా సేకరించడానికి మరింత గడువు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి కోరారు. ఈ మేరకు బుధవారం లేఖ రాశారు. పసుపు, మిరప పంటలకు మద్దతు ధర నిర్ణయించడానికి చొరవ తీసుకోవాలని విన్నవించారు.

## త్రిషకు ముఖ్యమంత్రి రూ. కోటి నజరానా

హైదరాబాద్, భద్రాచలం పట్టణం : భారత అండర్ 19 మహిళా క్రికెటర్ గొంగడి త్రిషకు సీఎం రేవంత్‌రెడ్డి రూ.కోటి నజరానా ప్రకటించారు. ఐసీసీ అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్ విజయంలో ముఖ్యభూమిక పోషించిన త్రిష బుధవారం జూబ్లీహిల్స్‌లో రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్రిషకు సీఎం రూ.కోటి నజరానా ప్రకటించి జ్ఞాపిక అందజేశారు. రాష్ట్రానికి చెందిన భారత అండర్ 19 క్రికెటర్ ధ్రుతి కేసరి, జట్టు చీఫ్ కోచ్ నౌషీన్, ట్రెయినర్ షాలినీలకు రూ.10 లక్షల చొప్పున ప్రకటించారు. సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, త్రిష తండ్రి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాజాను సొంతం చేసుకుంటాం

అమెరికా బాధ్యత తీసుకుని, దాన్ని పునర్నిర్మించాలని భావిస్తున్నట్లు చెప్పారు. ''పాలస్తీనియన్లు వేరేచోట స్థిరపడిన తర్వాత గాజా స్ట్రిప్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటుంది. అక్కడ ఇజ్రాయెల్ అమర్చిన ప్రమాదకరమైన బాంబులను, ఆయుధాలను నిర్వీర్యం చేసే బాధ్యతను తీసుకుంటుంది. దాడుల వల్ల అక్కడ నామరూపాల్లేకుండా ధ్వంసమైన భవనాలను పునర్నిర్మిస్తుంది. కాంక్రీటు శిథిలాల కింద అక్కడ ప్రజలు ఉంటున్నారు.

# దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి

* **ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**






మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) : కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల పై జరిగిన సమీక్షా సమావేశానికి ఎంఎల్ఎ మల్లారెడ్డితో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దైవ దర్శనం కల్పించడంలో సామాన్య ప్రజలకు పెద్దపీట వేయాలన్నారు. ఈ నెల 26న మహాశివరాత్రిని పురస్కరించుకొని కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దైవదర్శనం కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. . కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుండి మార్చి 1 వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలకు 6 నుండి 7 లక్షల మంది భక్తులు హాజరవుతారని, జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ బ్రహ్మోత్సవాలకు అవసరమైన నిధులను ముఖ్యమంత్రి తో మాట్లాడి తప్పకుండా అందిస్తామని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్ మాట్లాడుతూ మన జిల్లాలో కీసర గుట్ట (కేసరగిరి) శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలను ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా జరుపుకుంటామన్నారు. ఈసారి కూడా బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దైవ దర్శనానికి ఏర్పాటు చేసే 6 క్యూ లైన్ లలో మూడు క్యూ లైన్ లను సామాన్య భక్తులకు ఏర్పాటు చేసి వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని కలెక్టర్ ఆలయ అధికారులను ఆదేశించారు. శీఘ్ర దర్శనం, అభిషేకం టిక్కెట్లు ఆన్లైన్ లో కూడా అందుబాటులో ఉంటాయన్నారు. భక్తులకు త్రాగునీరు, నిత్యావసరాలు కావలసిన నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. 24 గంటలు పారిశుద్ధ్య కార్మికులతో దేవాలయ ప్రాంగణం, పరిసర ప్రాంతమంతా పరిశుభ్రాంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ స్థలంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా తగిన రీతిలో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. స్థానికంగా ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి, అవసరమైన చోట మరుగుదొడ్ల మరమత్తులు, లేని చోట తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరాయంగా విద్యుతు సరఫరా చేసి రహదారి వెంట విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. కొలను దగ్గర గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. 24 గంటల పాటు అంబులెన్సులతో కూడిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ప్రాంతాల నుండి అదనపు బస్సులను, ఏర్పాటు చేయాలనీ ఆర్టీసీ అధికారులను సూచించారు. వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బంది కలుగకుండా వై జంక్షన్ నుండి దేవాలయం వరకు ఉచిత ఆటోలను, షెటిల్ బస్సులను ఉంచాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎక్కడికక్కడే సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పొలిసు శాఖ వారు తగిన బందోబస్తు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయం తో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలీస్ శాఖ వారు పర్యవేక్షించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో అగ్ని మాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.డిసిపి పద్మజ మాట్లాడుతూ కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల నిర్వహాణలో జిల్లా అధికారులందరు వారివారికి కేటాయించిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఏర్పాట్ల నిర్వహాణలో ఏవైన సమస్యలు వస్తే సంబంధిత శాఖలు సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఆలయఈఓ సుధాకర్ రెడ్డి, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కు శుభాకాంక్షలు



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ రాష్ట్ర శాసన సభలో బీఆర్ఎస్ పార్టీ విప్ గా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు నియమించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుధవారం పేటబషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కెవిపి. అభిమాని, జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధి బీసు వెంకటేశం గౌడ్ ఎమ్మెల్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా

* **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : ప్రజల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ రాజీవ్ గృహకల్పను బుధవారం ఆయన సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి కుటుంబానికి అండగా నిలిచిన తోటి మిత్రులు



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన తలారి బాబు గత 15 రోజుల క్రితం మృతి చెందాడు. అతనికి భార్య, ముగ్గురు చిన్న పిల్లలున్నారు. దీంతో మృతుడు తోటి మిత్రుడైన తలారి బాబు కుటుంబానికి 199798 అతనితో పదవ తరగతి చదువుకున్న మిత్రులు అండగా నిలిచారు. మిత్రులందరూ కలిసి జమా చేసిన 17వేల రూపాయల నగదు, బియ్యం, నిత్యవసర సరుకులను బాబు కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. గతంలో కూడా తమ తోటి మిత్రుడు కోదాటి దేవరాజు మరణించగా, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూతనందించి అండగా నిలిచారు. తమ మిత్రులలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తమ వంతు సహాయంగా అండగా ఉంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గీస ఎల్లం, పెద్దిగారి దేవరాజు, కంచం నర్సింలు, లచ్చిగారి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వోదయ సాల్వెంట్స్ భారీ అగ్ని ప్రమాదం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : సర్వోదయ సాల్వెంట్స్ భారీ అగ్ని ప్రమాదం సంఘటన స్థలాన్ని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, ఐల చైర్మన్ రోషి రెడ్డి తో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘటన సంభవించడం చాలా బాధాకరం అని ఎటువంటి ప్రాణ నష్టం జరగపోవడం సంతోషకరమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ఎప్పటికప్పుడు అన్ని విభాగాల అధికారులతోటి మాట్లాడుతూ ఫైర్ డిపార్ట్మెంట్ తో కలిసి అన్ని విభాగాల డిపార్ట్మెంట్ వారు అందుబాటులో ఉండి చాక చక్యంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన అన్ని విభాగాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




## బడ్జెట్, వ్యవసాయక నల్ల చట్టాలు కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

* **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము**

దమ్మపేట, ప్రజాస్ఫూర్తి: కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ , వ్యవసాయక నల్ల చట్టాలు కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర రైతు కార్మిక సంఘాల ప్లాట్ఫామ్ జాయింట్ కమిటీల ఆధ్వర్యంలో దమ్మపేట జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు సిఐటియు జిల్లా నాయకులు పిట్టల అర్జున్, ఏ ఐ కేస్ నాయకులు సుంకరపాక ధర్మ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయాలని కేంద్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా దమ్మపేట లో జరిగింది కార్యక్రమం లో వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కేంద్రంలో నియంతగా కొనసాగుతూ వ్యవసాయక మూడు నల్ల చట్టాలను, 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మిక కర్షకులకు కట్టు బానిసలుగా చేసే చట్టాలను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన వైఖరిని వారు అన్నారు.13 నెలలు వెముకలు కోరిక చలిలో 760 మంది రైతుల బలిదానాలతో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ నడి సెంటర్లో విరోచితమైన రైతాంగ ప్రతిఘటన పోరాటాలు జరిగాయని భారత దేశ చిత్రపటంలో సువర్ణ అక్షరాలతో అవి లిఖించదగినవని ఈ సందర్భంగా రైతు పోరాటాలను గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పెల్లుబుక్కిన రైతు పోరాటాలను చూసిన బిజెపి ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకుంటామని లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చి, తమ ఎన్నికల ప్రయోజనాల కోసం పచ్చి మోసకారితనాన్ని మోడీ ప్రభుత్వం దివాలా కోరు విధానాన్ని అనుసరించిందని బ్రహ్మలజాతి సామ్రాజ్యవాద గుత్త ఆధిపత్యం కొరకు దేశం పెట్టుబడిదారులకు ఆదానీ అంబానీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా మోడీ సంస్కరణ ఆర్థిక విధానాలు ఉన్నాయని ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. దానికి నిదర్శనమే దేశ ఆర్థిక బడ్జెట్ రూపకల్పన గా ఉంది, బీహార్ తదితర ఎన్నికల నేపథ్యంలో సూసంపన్నుల గెలిపించుకోవడం కోసం తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నికల బడ్జెట్ సంపన్నుల కోసం ఏర్పాటుచేసిన విధంగా ఉన్నది తప్ప అట్టడుగు వర్గాలకు పేదలకు పనికొచ్చే బడ్జెట్ లాగా లేదని విమర్శించారు. ముఖ్యంగా ఆదాని అంబానీ కార్పొరేషన్ ప్రభుత్వ ఆస్తులను సంపదను దోచిపెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ జేబులు నింపుతుందని మండిపడ్డారు. ఈ దేశానికి రైతే రారాజు రైతే వెన్నుముకని చెప్పే కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విరిచి, పెట్టుబడుదారులకు కట్టు బానిసలుగా చేసే నల్ల మూడు వ్యవసాయక చట్టాలను, 44 కార్మిక చట్టాలను బ్రిటిష్ కాలం నాటి చట్టాలను కార్మికులకు మెడకు ఉరిత్రాడుల బిగించే క్రూరమైన చట్టాలను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన వైఖరని, ఈ వైఖరిని ప్రతి ఒక్కరు ఎండగట్టాలని మోడీ ఆర్థిక పారిశ్రామిక సంస్కరణ విధానాలని ప్రజలు దేశవ్యాప్తంగాప్రజలు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ యు కె ఎస్ డివిజన్ నాయకులు పందూరి వీరబాబు, జగదీష్, మల్లేష్, మంగరాజు, పి ఓ డబ్ల్యు నాయకులు గంగాధర నాగమణి, దాసరి సుజాత, పవిత్ర,టి యు సి ఐ నాయకులు అనిల్ కుమార్, జుంజునూరి నాగరాజు,సిఐటియు కృష్ణ హరిబాబు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : శాసన మండలి లో బి ఆర్ ఎస్ పార్టీ విప్ గా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ను, శాసన సభలో పార్టీ విప్ గా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె పి వివేకానంద్ లను బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించిన సందర్భంగా బుధవారం వారు మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కేసీఆర్ వారిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జన్మదిన వేడుకలకు హాజరు కావాలని కాంగ్రెస్ నేతకు ఆహ్వానం



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొలను తులసీ రెడ్డి (కేటీఆర్) కాలనీ వాసులు రాజేష్ వర్మ కూతురు మొదటి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 11 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏలూరి సత్య (నాని) శుధీర్ వర్మ , సుబ్బరాజు, రావూరి మౌళేశ్వరరావు, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు, పంట పొలాలను ఆశ్రయిస్తున్న వానరాలు







ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: వన్య ప్రాణాలకు నీటిని అందించేందుకు వివిధ స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి నీటి తొట్లలో నీరు కరవవుతుంది. మండలంలోని ఆయా గ్రామాల్లో రహదారుల వెంట వన్య ప్రాణాలకు తాగునీటిని అందించేందుకు గతంలో నీటి తొట్ల విరివిగా ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం వేసవి సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే ఎండ ప్రభావం పెరిగి నీటి తొట్లలో నీరు లేక వానరాలు వెలవెలబోతున్నాయి. అంతేగాకుండా రహదారి వెంట ఒక దాంట్లో కాకుంటే మరో నీటి తొట్టిలో నీరు దొరుకుతుందని వెళ్తున్న వానరాలతో వాహనాదారులకు ఇబ్బందులకు గురవుతున్నారు. నీటి కోసం తొట్ల వెంబడి వెళ్తున్న వానరాలు భారీ వాహనాలు వచ్చిన సమయంలో ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నాయి. ఈ క్రమంలో నీటి తొట్లలో నీరు కరువై గ్రామాలు, పంటల పొలాల్లోని బోర్లు, బావులకు వద్దకు చేరుకుంటున్నాయి. అయితే నీటి తొట్లు ఏర్పాటు చేసి నీరు అందించక పోవడంతో వానరాలు గ్రామాలు, పంట పొలాల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని నీటి తొట్లలో నీటిని నింపి వానరాలకు నీటిని అందించాలని పలువురు కోరుతున్నారు.

## సర్వోదయ సాల్వెంట్స్ భారీ అగ్ని ప్రమాదం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : సర్వోదయ సాల్వెంట్స్ భారీ అగ్ని ప్రమాదం సంఘటన స్థలాన్ని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, ఐల చైర్మన్ రోషి రెడ్డి తో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘటన సంభవించడం చాలా బాధాకరం అని ఎటువంటి ప్రాణ నష్టం జరగపోవడం సంతోషకరమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ఎప్పటికప్పుడు అన్ని విభాగాల అధికారులతోటి మాట్లాడుతూ ఫైర్ డిపార్ట్మెంట్ తో కలిసి అన్ని విభాగాల డిపార్ట్మెంట్ వారు అందుబాటులో ఉండి చాక చక్యంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన అన్ని విభాగాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ నుంచి ముస్తాబాద్ మండల రైతులకు సాగునీటిని అందించాలి

- **వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి ఎదురవ్వకుండా చర్యలు చేపట్టాలి**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండల రైతన్నకు మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ నుంచి సాగునీటిని అందించాలని ముస్తాబాద్ అఖిల పక్షం నాయకులు విజ్ఞప్తి చేశారు. మండల రైతులతో కలిసి ముస్తాబాద్ అఖిల పక్షం నాయకులు తహశీల్దార్‌కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మండలంలోని పొలాలు ఎండిపోకుండా ఉండేందుకు మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ నుంచి ముస్తాబాద్ పట్టణంలోని లింగంకుంట, పెద్ద చెరువులను నింపి పంటలకు, గ్రామాలకు నీటిని అందించాలని కోరారు. అంతేగాకుండా వేసవి దృష్ట్యా మండల కేంద్రంతోపాట గ్రామాల్లో ప్రజలకు నీటి ఎద్దడి ఎదురవ్వకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వేసవి ఇంకా ప్రారంభం కాకుండానే ఇప్పటికే ఎండలు తీవ్రత పెరిగిందని తెలిపారు. ఇప్పటికే మండలంలోని ఆయా చెరువులు, కుంటల్లో నీటి సామర్థ్యం కూడా తగ్గిందని తెలిపారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు, రైతులకు నీటి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్న క్రమంలో సమస్య ఎదురవ్వకుండా ఉండేందుకు ఇప్పటి నుంచే అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు యండి. సర్వర్, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, గూడూరి భరత్, తాళ్ళ రాజు, కంచం నర్సింలు, అన్వర్, శరయ్య, ముక్క మల్లయ్య, బండి ఎల్లం, కోడె శ్రీనివాస్, ఎండి. జహంగీర్, రైతులు నీరటి సత్యం, అరుట్ల నర్సింహా రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నీరటి శంకర్, దేవేందర్ రెడ్డి, పెంటయ్య, అనమేని రాములు, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ




హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను బుధవారం తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సామాజిక బాధ్యతగా సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు ప్రయత్నించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు జర్నలిస్టు సంఘాలు ఇందు కోసం కృషి చేయాలని కోరారు. ఈ 2కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర నాయకులు లింగబత్తిని కృష్ణ, ముత్యం ముఖేష్ గౌడ్, వెల్తూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కుత్బుల్లాపూర్ మండల్ షాపూర్ నగర్ లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ఉమా మహేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్, కీలుకానీ లక్ష్మణ్ పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేసే దానికోసం 2019 లో వేతనాల కోడ్, 2020లో పారిశ్రామిక సంబంధాలు కోడ్ , సామాజిక భద్రత కోడ్ , వృత్తి భద్రత ఆరోగ్యం , నేచర్ అఫ్ వర్క్ కోడ్ తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించిన కార్మిక హక్కుల్ని కాలరాసి యజమానులకు కార్మికుల్ని బానిసలుగా మార్చే కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ రూపంలో అమలు చేయాలన్నారు. కార్పొరేట్ సంస్థలకి ఊడిగం చేయటం కోసం ఈ లేబర్ కోడ్స్ ని అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం కార్మికుల హక్కులను కాల రాయడం తప్ప మరొకటి కాదని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ల లాభాల కొరకు కార్మికుల పని దోపిడీ కీ మరింత తీవ్రతరం చేసేందుకు ఈ లేబర్ కోడ్స్ తీసుకొచ్చారన్నారు. ఈ ప్రమాదాన్ని గుర్తించి ఈ చట్టాలను కార్మికులు వ్యతిరేకిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కొత్త యూనియన్ల రిజిస్ట్రేషన్ లను 45 రోజుల్లో పూర్తి చేయాలన్న నిబంధనలను నిలుపుదల చేయడం కార్మికులను ఈ కోడ్స్ ను అడ్డుపెట్టుకొని కార్మికులను హైయర్ & ఫైర్ పద్ధతులో ఇష్టం వచ్చినట్లు తొలగించడం ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ తో నోటీసు ఇవ్వకుండా బెనిఫిట్స్ ఇవ్వకుండా తొలగించడం , వందమందికి పైన కార్మికులు పనిచేస్తున్న కంపెనీల లే ఆఫ్ లాక్ అవుట్ ప్రకటించాలన్న మూసివేయాలన్న ప్రభుత్వ అనుమతి లేకుండా యాజమాన్యం నిర్ణయం తీసుకోవడానికి వీలు కల్పించడం వల్ల 300 మంది కి పైగా కార్మికులు ఉంటేనే తప్ప ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే నిబంధన వల్ల 90 శాతం మంది కార్మికుల బ్రతుకులు ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి మరో దుర్మార్గమైన చర్య అన్నారు. లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల ప్రాణాలకే భద్రత లేకుండా పోవడంతో పాటు పిఎఫ్ ఈఎస్ఐ బోనస్ కనీస వేతనాలు అమలు లాంటి ప్రాథమిక చట్టాల అమలు అధోగతి అయ్యే పరిస్థితి కార్మికుల హక్కులు కాలరాసే ఏ ప్రభుత్వమైనా తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు గూడ ఐలయ్య, దేగల సతీష్ కుమార్, జనార్ధన్ ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్ నరసింహ రెడ్డి అశోక్ రెడ్డి సిఐటియు నాయకులు పసుల అంజయ్య, ఈ దేవదానం కే శీను, బి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

* **సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్**







కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా బాచుపల్లి మండలం ప్రగతి నగర్ , బాచుపల్లి మండల ఆఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ సంపద సృష్టికర్తలైన కార్మికులకు రైతులకు వ్యవసాయ కూలీలకు బడ్జెట్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో పెట్టుబడిదారులు, కార్పొరేట్స్ దేశ సంపదని, ప్రకృతి వనరులను లూటీ చేసే విధంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని ఎద్దేవా చేశారు. సామాన్య ప్రజానీకం యొక్క జీవన పరిస్థితులు మెరుగుపడే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని మధ్యతరగతి ప్రజానీకానికి ఏదో ఒరగ బెడతామన్నట్లు భ్రమలు కల్పించి ఓటు బ్యాంకు గా మార్చుకునే ప్రయత్నం చేశారన్నారు. విద్య వైద్య రంగాల అభివృద్ధికి కేటాయింపు లు తగ్గించి కార్పొరేట్స్ దోచుకునే దానికి అవకాశాలు కల్పించారన్నారు. దేశ సంపదలో 60 శాతం గా ఉన్న వ్యవసాయ రంగం యొక్క సంపదను కార్పొరేట్స్ కి దారదత్తం చేసే దానికోసం రైతాంగాన్ని ,వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే చర్యలు చేపట్టిందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన నీ చైతన్య నీ పెంపొందించి ప్రజా ఉద్యమాలు నిర్మించడంలో కార్మిక కర్షక వ్యవసాయ కూలీ సంఘాలు పనిచేస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జమీల్, వెంకటేష్ ,భాస్కర్,రమేష్, యాదయ్య ,రాములు, సువర్ణ ,లక్ష్మి, ఐ ఎన్ టి యు సి నాయకులు వి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## మరమ్మత్తులకు నోచుకోక మూలకు పడ్డ వైకుంఠ రథం

- **బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ ఎంపిడిఓ కార్యాలయంలో ఉన్న వైకుంఠ రథం మరమ్మత్తులకు నోచుకోక మూలన పడుందని బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి తెలిపారు. వైకుంఠ రథం మండల ప్రజలకు అందుబాటులో లేక సంవత్సరం పైగా అవుతున్న నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. దీంతో దురదృష్టవశాత్తు మరణించిన వారి భౌతిక కాయాలను అంత్యక్రియలకు తరలించేందుకు, ముఖ్యంగా ఆర్థికంగా లేని నిరుపేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితిలో మండలంలో ఎవరైనా మరణిస్తే పక్క మండలాల వైకుంఠ రథాలపై ఆధారపడాల్సి వస్తుందని, ఈ క్రమంలో చాలా వరకు డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వైకుంఠ రథంకు మరమ్మత్తులు చేయించి అందుబాటులోకి తీసుకు రావాలని బుధవారం ఎంపిడిఓకు వినతి పత్రాన్ని అందజేసి ఆయన కోరారు. దీనికి సానుకూలంగా



స్పందించిన ఎంపిడిఓ త్వరలోనే వైకుంఠ రథానికి మరమ్మత్తులు చేయించి అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చినట్లు కార్తీక్ రెడ్డి తెలిపారు. వినతి అందించిన వారిలో బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ గౌడ్ తదితరులున్నారు.

## కరీంనగర్ పద్మవాణి సొసైటీచే హెల్త్ క్యాంప్



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో కరీంనగర్ పద్మవాణి సొసైటీ వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గీతాంజలి 50 మందకి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ యాదగిరి, ఎఎన్ఎంఎస్ ధనలక్ష్మి, రాజనరసమ్మ, ఆశా వర్కర్ మంజుల, జ్యోతి, హరి మాలతి, పద్మపాణి జిల్లా కో ఆర్డినేటర్ రమేష్, సూపర్ వైజర్ సుదర్శన్, లింక్ వర్కర్స్ రజిత, నీతు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ డిగ్రీ అండ్ పీ.జీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం



కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి : కూకట్ పల్లి సిద్ధార్థ డిగ్రీ అండ్ పీ.జీ కళాశాలలో బుధవారం ఆయుష్ బ్లడ్ బ్యాంక్ హైదరాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధార్థ డిగ్రీ అండ్ పీ.జీ విద్యాసంస్థల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసి పలువురికి ప్రాణదాతలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలోని విద్యార్థులకు అన్నదానం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : తెలుగునాడు సమితి అధ్యక్షులు గుమ్మడి హరిప్రసాద్ జన్మదిన సందర్భంగా చర్లపల్లి ఈసీ నగర్ లో పీర్స్ అనాధాశ్రమం లోని విద్యార్థుల మధ్య తెలుగు నాడు సమితి అధ్యక్షులు, తెలుగు నాడు దినపత్రిక సంపాదకులు సీనియర్ జర్నలిస్ట్ గుమ్మడి హరిప్రసాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి తదనంతరం అందరికీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకొని, మంచి మార్కులతో ఉత్తీర్ణత చెంది ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. అనాధ ఆశ్రమంలోని విద్యార్థులకి కావలసిన స్కూల్ ఫీజులు, పుస్తకాలు అందించడానికి మంచి మనసున్న దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీర్స్ అనాధాశ్రమం నిర్వాహకులు కుమార్, ధరణి దినపత్రిక ఎడిటర్ రోజా రాణి, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహ, టిడబ్ల్యూజెఎఫ్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు గంగి కృష్ణ, కార్యదర్శి రామచంద్రమూర్తి, కోశాధికారి నరేష్, డి కిరణ్ కుమార్ రావు, కుమారస్వామి తదితరులు పాల్గొని హరి ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# రైతు భరోసా నిధులు విడుదల

- లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ
- వివరాలు వెల్లడించిన మంత్రి తుమ్మల

**తెలంగాణ బ్యూరో:** రైతులకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసింది. మండలాల్లో గ్రామాల వారీగా నగదు జమ జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం ఒక ఎకరం వరకు సాగులో ఉన్న భూములకు లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం నగదు జమ చేసింది. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 17.03 లక్షల మంది రైతుల అకౌంట్లలో రైతుభరోసా నిధులు జమైనట్లు చెప్పారు. రైతు భరోసా ప్రారంభించినప్పుడు విడుదల చేసిన నిధులతో కలుపుకొని ఇప్పటివరకు రూ.1,126.54 కోట్లు రైతు భరోసా నిధులు జమ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. రైతులకిచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా నిధులను నిర్ణీత కాల వ్యవధిలోనే చెల్లించేందుకు కృత నిశ్చయంతో ఉందన్నారు. తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత రైతులేనని స్పష్టం చేశారు. అదేవిధంగా పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు.

# మరి మాకు...?

- రైతు భరోసా నిధులు విడుదల
- లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ
- ఒక ఎకరం వరకు మాత్రమే
- ఎదురుచూస్తున్న మిగతా రైతులు

**తెలంగాణ బ్యూరో:**

రైతులకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసింది. మండలాల్లో గ్రామాల వారీగా నగదు జమ జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఒక ఎకరం వరకు సాగులో ఉన్న భూములకు లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం నగదు జమ చేసింది. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 17.03 లక్షల రైతుల అకౌంట్లకు రైతుభరోసా నిధులు జమ అవుతాయని చెప్పారు. అయితే, మిగతా రైతులు కూడా రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. వారికి ఇచ్చారు.. మరి మకెప్పుడిస్తారని ప్రభుత్వాన్ని అడుగుతున్నారు.



# పరువు కోసం పోరుకు దూరం..!

- ఎమ్మెల్సీ ఎన్నికలపై సర్వే
- పోటీ చేయొద్దని కేసీఆర్ నిర్ణయం?



**కరీంనగర్ బ్యూరో:** ఉత్తర తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి మొదలైంది. మార్చి 29తో ఖాళీ అయ్యే ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతో పాటు రెండు టీచర్స్ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. అయితే నోటిఫికేషన్ విడుదలకు ముందు నుంచే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దూకుడును ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికే ఈ రెండు పార్టీలు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఖరారు చేశాయి. ప్రచారంలో కూడా దూకుడును పెంచాయి. కానీ తెలంగాణ స్వరాష్ట్ర కలను నిజం చేసి, రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలో మాత్రం స్పందన కరువైంది. ఈ ఎన్నికలకు కారు పార్టీ దూరంగా ఉండనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎటువంటి మీటింగులు, ఎన్నికలపై ప్రణాళిక సమావేశాలు ఏర్పాటు చేయకపోవడంతో పోటీకి పార్టీ దూరంగా ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు భావిస్తున్నారు. దీనిపై పార్టీ అధిష్టానం త్వరలోనే ఒక నిర్ణయానికి రానున్నట్లు సమాచారం. అయితే మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సర్వే నిర్వహించినట్లు, ఆ నివేదికలో పార్టీకి ఉమ్మడి జిల్లాల్లో అనుకూల పరిస్థితులు ఉమ్మడి జిల్లాల్లో లేనట్లు తేలిందని టాక్. దీంతో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు పోటీ చేసి పరువు పోగొట్టుకోవడం కన్నా పోటీ చేయకుండా ఉండడమే మేలని పార్టీ అధిష్టానం భావిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇటీవలే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కేటీఆర్ పర్యటన సందర్భంగా నామమాత్రంగా అయినా ఎమ్మెల్సీ ఎన్నికలపై స్పందించకపోవడంతో ఈసారి పోటీలో లేనట్లేనని పరోక్షంగా సంకేతాలు ఇచ్చారని పార్టీ వర్గాలు అనుకుంటున్నాయి. ఎన్నిక ఏదైనా పోటీలో ఉంటామని, మాకు పోటీ ఏ లేదని ముందుకు వచ్చే టీఆర్ఎస్ పార్టీ ఇలా ఎన్నికలకు ఎందుకు దూరంగా ఉంటుంది.. ఉద్యమ పార్టీకి ఏమయి ఉంటుంది అనే అంశాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. గత 10 ఏళ్ల పాలనలో నిరుద్యోగ వర్గాలకు జాబ్ నోటిఫికేషన్లు వేయకపోవడం, పేపర్ లీకేజ్ వంటి వ్యవహారం, నిరుద్యోగుల్లో పార్టీ వ్యతిరేకత ఈ పోటీ చేయకపోవడానికి కారణాలుగా భావించవచ్చు.

**బీజేపీ వ్యతిరేక ఓట్లపై గురి..**

అయితే బిఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉంటే బీజేపీ వ్యతిరేక, కారు పార్టీ అనుకూల ఓట్లు తమ పార్టీకే పడతాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. గతంలో రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సంగ్రామంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గంగుల వర్సెస్ సంజయ్ మధ్య గట్టి పోటీ ఉంది. జిల్లాలో బండి సంజయ్ కార్యకర్తలకు బీఆర్ఎస్ నేతలకు మధ్య ఘర్షణ వాతావరణంలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బిజెపి వ్యతిరేక ఓట్లు కాంగ్రెస్ పార్టీకే వస్తాయని హస్తం నేతలు భావిస్తున్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షాక్

- షోకాజ్ నోటీసు జారీ చేసిన పార్టీ
- వివరణ ఇవ్వాలంటూ ఆదేశం
- పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశం?



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ బుధవారం షోకాజ్ నోటీసు జారీ చేసింది. కుల గణన సర్వేను తప్పుబడుతూ అభ్యంతరకరమైన భాషతో వ్యాఖ్యలు చేయడం, కుల గణన ఫారంను దగ్ధం చేయడంపై వివరణ ఇవ్వాలంటూ ఈ నోటీసుల్లో పేర్కొంది. మల్లన్న ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకుంటే ఆయనపై వేటు తప్పదనే సంకేతాలు వినిపిస్తున్నాయి. పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆచారాలు పాటించినవారిపై చర్యలు

- హిందూయేతర ఉద్యోగులు ఇతర విభాగాలకు బదిలీ
- మొత్తం 18 మందిపై క్రమశిక్షణ చర్యలు
- వీఆర్ఎస్ తీసుకునే వారికి కూడా అనుమతి
- తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన టీటీడీ

**తెలంగాణ బ్యూరో:** తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. హిందూయేతర ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలకు ఉపక్రమించింది. విధుల్లో ఉన్నప్పుడు హిందూయేతర మత ఆచారాలు పాటించినవారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఈ మేరకు టీటీడీ తాజాగా ఆదేశాలను జారీ చేసింది. మొత్తం 18 మందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. హిందూయేతర ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇటు వీఆర్ఎస్ తీసుకునే వారికి కూడా అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. గతేడాది నవంబరు 18న టీటీడీ బోర్డు సమావేశం లో చేసిన తీర్మానం మేరకు ఈ చర్యలు తీసున్నట్టు ఆ ఉత్తర్వుల్లో వెల్లడించారు.



## గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**మంచిర్యాల:** ఈ నెల 14 నుండి 16 తేదీ వరకు మంచిర్యాల జిల్లా లో జరగబోయే బొక్కలగుట్ట ఆదివాసి నాయకపోడు ఆధ్వర్యంలో గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర గోడపత్రాలను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. వారిని ప్రత్యేకంగా ఈ జాతరకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జైపూర్ మండల అధ్యక్షులు పాత ప్రశాంత్ ఆదివాసి యువజన జిల్లా నాయకులు అశోక్, నాయకపోడు కుల సంఘ నాయకులు భీముని సంజీవ్ పాల్గొన్నారు.



## విజయ్ మాల్యా పిటిషన్..

# బ్యాంకులకు నోటీసులు

- హైకోర్టును ఆశ్రయించిన వ్యాపారవేత్త
- రుణాలను అధికంగా వసూలు చేశాయంటూ పిటిషన్
- విచారణ జరిపిన హైకోర్టు
- ఈ అంశంపై స్పందించాలంటూ పలు బ్యాంకులను నోటీసులు

**తెలంగాణ బ్యూరో:** విజయ్ మాల్యా ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. రూ.వేల కోట్లు రుణాలు తీసుకుని వాటిని ఎగ్గొట్టి విదేశాలకు చెక్కేసిన వ్యాపారవేత్త. అతనిని భారత్‌కు తిరిగి తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి కానీ ఏ ఒక్కటీ ఫలించలేదు. కాగా తాజాగా విజయ్ మాల్యా విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తాను తీసుకున్న రుణాలను బ్యాంకులు అనేక రెట్లు అధికంగా వసూలు చేశాయని మాల్యా తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు తన బ్యాంకు ఖాతాలకు సంబంధించిన స్టేట్‌మెంట్లను అందించాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

తనతో పాటు ప్రస్తుతం లిక్విడేషన్‌లో ఉన్న యూబీహెచ్ఎల్ తదితర సంస్థల నుంచి వసూలు చేసిన మొత్తాల వివరాలను అందించాలని కోరారు. తాజాగా న్యాయస్థానం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా మాల్యా తరఫు న్యాయవాది తన వాదనలు వినిపించారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ సుమారు రూ.6,200 కోట్ల రుణాన్ని తీసుకోగా.. దీనికి సంబంధించి రూ. 14 వేల కోట్లను రికవరీ చేసినట్లు తెలిపారు.

"ఈ విషయం గురించి లోక్‌సభలో ఆర్థిక మంత్రి తెలియజేశారు. మాల్యాకు చెందిన రూ.14, 131 కోట్ల విలువైన ఆస్తులను బ్యాంకులు రికవరీ చేశాయని ఆమె తెలిపారు. ఆయన తీసుకున్న రుణంలో దాదాపు రూ.10, 200 కోట్లు చెల్లించినట్లు రికవరీ అధికారి కూడా తెలిపారు. పూర్తి రుణం చెల్లించినప్పటికీ.. ఇంకా రికవరీ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. మాల్యాకు సంబంధించిన రికవరీ చర్యలపై స్టే విధించాలని కోర్టును కోరుతున్నాను. దీనికి సంబంధించి అన్ని బ్యాంకు నుంచి అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలి'' అని న్యాయవాది అభ్యర్థించారు.

వాదనలు విన్న న్యాయస్థానం.. ఈ అంశంపై స్పందించాలంటూ ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు సహా 10 బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 13లోగా స్పందన తెలియజేయాలంటూ గడువు విధించింది. ఇదిలా ఉండగా.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల విషయంలో మోసం చేసినట్లు విజయ్ మాల్యా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన ఆయన మార్చి 2016 నుంచీ బ్రిటన్‌లో నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు రప్పించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే ఆయన హైకోర్టును ఆశ్రయించగా.. బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చింది.





# కుల గణన.. బీసీలను అణచివేసే కుట్రే

- నివేదిక అంతా తప్పుల తడక
- ఓబీసీలపైనే ప్రేమే
- బీసీల్లో హిందువులు, ముస్లింలు ఏంటి?
- 52శాతం ఉండాల్సిన 42 శాతానికి తగ్గారు
- విమర్శలు గుప్పించిన బీజేపీ ఎంపీ లక్ష్మణ్



**తెలంగాణ బ్యూరో:** కుల గణన అంశం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంలో చేపట్టిన ఈ సర్వేపై బీసీల నుంచే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కాంగ్రెస్‌లోని కొందరు బీసీ నాయకులు కూడా ఈ కుల గణనపై తీవ్ర అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే తాజాగా ఈ అంశంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీసీలను అణచివేయడానికే రేవంత్ సర్కార్ ఈ నివేదికను తీసుకొచ్చిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఈ సర్వేలో ఉన్న తప్పులను యుద్ధప్రాతిపదికన సరిదిద్దాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలోని బీసీల లెక్కలను ఎందుకు తగ్గించి చూపించారో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు బీసీల్లో హిందువులు, ముస్లింలు ఏంటని నిలదీశారు. ఓబీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రేమ ఒలకబోస్తోందని, ఈ విషయం నివేదికతో తేటతెల్లమయిందన్నారు.

**కనీస అవగాహన ఉండాలి**

2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల శాతం 52గా ఉందని అప్పట్లో ప్రభుత్వం తెలిపింది. కేటీఆర్ కూడా ఈ విషయాన్ని వెల్లడించారు. కానీ ఇప్పుడు 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణన సర్వేలో బీసీల సంఖ్య ఎలా తగ్గింది? 52శాతం నుంచి 46.3శాతానికి ఎలా తగ్గింది? అని ప్రశ్నించారు లక్ష్మణ్. పొద్దు నిద్ర లేచినప్పటి నుంచి రాజ్యాంగాన్ని చేతబట్టుకుని తిరుగుతున్న రాహుల్ గాంధీకి కనీస అవగాహన ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నివేదికలో బీసీ హిందువులు 46.3శాతం, బీసీ ముస్లింలు 10శాతం ఉన్నట్లు వెల్లడించారని, ఇదొక భారీ కుట్ర అని ఆయన ఆరోపించారు. ముస్లింల మన్ననలు పొందడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నివేదికను రూపొందించిందని విమర్శించారు. ముస్లింలకు న్యాయం చేయడం కోసం బీసీలను మోసం చేయడం ఎంత వరకు న్యాయమో కాంగ్రెస్ చెప్పాలని, ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. రాహుల్ గాంధీ.. రాజ్యాంగాన్ని పట్టుకుని తిరగడం కాదని, ఒకసారైన చదివితే అందులో ఏం ఉందో తెలుస్తుందని అన్నారు.

**బీసీల రిజర్వేషన్లు ముస్లింలకు**

కాంగ్రెస్.. ముస్లింల ప్రాపకం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తహతహలాడుతోందని, అందుకోసం బీసీలకు అన్యాయం చేయడానికి కూడా సిద్ధమైందని ఆరోపించారు. వైఎస్ఆర్ హయాంలోకూడా బీసీలకు దక్కాల్సిన 4శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టారన్నారు. బీసీలను మోసం చేయడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని, నెహ్రూ, ఇందిరా గాంధీ హయాం నుంచే బీసీలకు అన్యాయం చేస్తూ వస్తున్నారని చెప్పారు. రాహుల్ గాంధీ.. నెహ్రూ, ఇందిరా గాంధీ చరిత్ర తెలుసుకోవాలని హితవు పలికారు. కుల ఆధారిత రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నెహ్రూ లేఖ రాస్తే.. రాజీవ్ గాంధీ దానిని లోక్‌సభలో చర్చించారని, అది కాంగ్రెస్ నేతల చరిత్ర అని విమర్శలు చేశారు. కామారెడ్డి సభలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేస్తామంటూ బీజేపీ సహించదని హెచ్చరించారు.

## విమానంలో సాంకేతిక లోపం..

# 5 గంటల ఆలస్యం

- ఆఖరి నిమిషంలో ఆగిన హైదరాబాద్-తిరుపతి విమానం
- దాదాపు ఐదు గంటలు ఆలస్యం మండిపడ్డ ప్రయాణికులు

**తెలంగాణ బ్యూరో:** హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాల్సిన విమానం టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది. రన్‌వేపై పరుగందుకుంది. ఇంతలో ఏమైందో ఏమో కానీ ఒక్కసారిగా ఆగిపోయింది. ఏం జరిగిందా అని ప్రయాణికులు ఆందోళన చెందగా.. చిన్న సాంకేతిక లోపం తలెత్తినట్లు యాజమాన్యం వెల్లడించింది. తొలుత కొద్దిసేపట్లో తిరిగి ప్రయాణం మొదలవుతుందని యాజమాన్యం ప్రకటించింది. కానీ ఆ తర్వాత మరింత ఆలస్యం కానున్నట్లు మరో ప్రకటన చేసింది. దీంతో ఉదయం 5:30 గంటలకు బయలుదేరాల్సిన విమానం గంటల తరబడి ఆలస్యం కావడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. ఎర్‌లైన్స్ సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణాలకు సిద్ధం చేసే విమానాల పనితీరును ముందస్తుగా పరిశీలించుకోరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. దైవ దర్శనం కోసం వెళ్తున్న తమకు వెంటనే ప్రత్యామ్నాయం చూపాలని, ఇతర విమానాల్లో తక్షణ ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అలియన్స్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 91877 విమాన సర్వీసు ఎప్పటిలా ఉదయం 9 గంటలకు 47 మంది ప్రయాణికులతో తిరుపతికి బయలుదేరింది.



# విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

* కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. గండిమైసమ్మలో శ్లోకా స్కూల్ 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కె. జైవీర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితేయడమే కాకుండా, వారి ఉజ్వల భవిష్యత్తును మెరుగుపరచడానికి ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "శ్లోకా స్కూల్ విద్యార్థులు విద్యా, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో ప్రగతి సాధించడం చాలా ఆనందకరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ప్రతిభను బయటకు తేవడమే కాక, వారి భవిష్యత్తును మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి" అని అన్నారు. అనంతరం, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, నాటకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే విద్యార్థులను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించారు. అలాగే, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ వేడుకలో దుండిగల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శంభిపూర్ కృష్ణ, మాజీ కౌన్సిలర్ సాయి యాదవ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, రాజశేఖర్ యాదవ్, సోమేష్ యాదవ్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, అడ్వకేట్ కమలాకర్, వేణు యాదవ్ , విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, సిబ్బంది, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

* **పాపిరెడ్డినగర్ బస్తీ అధ్యక్ష అభ్యర్థి ఊట్ల చంద్ర రెడ్డి**





శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : దేవదేవుళ్లకు ప్రతిరూపం ప్రజల ఆరాధ్యమైన అవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో మరోసారి అధ్యక్షుడిగా తనను గెలిపించాలని పాపిరెడ్డినగర్ బస్తీ అధ్యక్ష అభ్యర్థి ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పాపిరెడ్డి నగర్ బస్తీలోని రోడ్ నెంబర్ 12 మధ్యలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం (ఎన్నికల బహిరంగ సభ) కు బస్తి ఇంటి యజమానులు పెద్ద ఎత్తున హాజరై ముక్త కంఠంతో చంద్ర రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ అభివృద్ధి కోసం తాను అహర్నిశలు శ్రమిస్తున్న విషయం ఇంటి యజమానులు అందరికీ తెలిసిన విషయమన్నారు. సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అందిస్తున్న సహకారానికి బస్తి వాసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే తనపై అసత్య ఆరోపణలు చేస్తూ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రత్యర్థి క్రూరమృగం విశ్వప్రయత్నం చేస్తుందన్నారు. ఇంటి యజమానులను తప్పుదోవపట్టిస్తూ ఓట్లు దండుకొని అందళమెక్కలని ప్రయత్నిస్తున్న మృగాన్ని ఓడగొట్టి బస్తి నుంచి తరిమివేసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. శుక్రవారం జరిగే ఎన్నికల్లో మరోమారు అధ్యక్షుడిగా గెలుపొందిన రెండు నెలల్లోనూ పాపిరెడ్డి నగర్ బస్తీలో కొనసాగుతున్న అక్రమ వాటర్ ప్లాంట్ ను తొలగింప చేస్తానన్నారు. బస్తి లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని తండ్రి సమానంగా భావించే హన్మంత్ రెడ్డి ప్రత్యర్థులు ఇచ్చిన స్క్రిప్ట్ ను పట్టుకొని నా పై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. ఇదే విషయమై నేను ఎక్కడ వసూళ్లకు పాల్పడ్డానో నిరూపించాలని హన్మంత్ రెడ్డి ని నిలదీయగా ప్రత్యర్థులు చెప్పినట్లు చేయాల్సి వచ్చిందని నన్ను క్షమించమని హన్మంత్ రెడ్డి వివరణ ఇచ్చినట్లు చంద్రారెడ్డి బస్తి వాసుల సమక్షంలో తెలిపారు. గత ఎన్నికల్లో ఓడిన ప్రత్యర్థి రాంరెడ్డి కి తమ కమిటీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ ఇతర కమిటీ సభ్యుల సలహాల మేరకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా దొడ్ల రామ్ రెడ్డికి అవకాశం కల్పించామన్నారు. గత మూడేళ్ల కాలంలో తాను కూడా ఓ సభ్యుడిగా ఉండి తీరా ఎన్నికల సమయంలో ప్రత్యర్థుల పంచిన పోయి తనపై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గుర్తుకు సంబంధించిన విషయంలో ఒక రూమ్ లో ఆవు దూడను, పులిని ఉంచితే ఆవు దూడ ను తిని పులి బయటకు వస్తుందంటూ ఎగతాళి ప్రచారాలతో తన క్రూరత్వాన్ని చూపిస్తున్నారు. ఆలయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన తాను ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధిగా ప్రవర్తిస్తూ గెలవాలనే క్రూరమృగంలా ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి వ్యక్తులు సహకరిస్తున్న ప్రత్యర్థి ని తప్పక ఓడించాల్సిన పరిస్థితి ఇంటి యజమానులపై ఉందని చంద్రారెడ్డి స్పష్టం చేశారు.

* **రామకృష్ణారెడ్డి బస్తికి ఒరగబెట్టింది ఏమీలేదు : కె.వెంకటేష్**

పాపిరెడ్డి నగర్ బస్తి కి తానే ఫౌండర్ అంటూ బస్తి వాసులను తికమక పెట్టె రామకృష్ణ రెడ్డి బస్తి కి ఒరగబెట్టింది ఏమిలేదని స్థానిక నేత కె.వెంకటేష్ పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా నిర్వహించిన బహిరంగ సమాశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చంద్రారెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఒకరినొకరు కొట్టుకున్న అభ్యర్థులందరూ ఏకమై బస్తీని అభివృద్ధి పథంలో నడిపే నాయకుడు చంద్రారెడ్డి ని ఓడించేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. 7న జరిగే ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా చంద్ర రెడ్డిని మరోమారు గెలిపించాలని వెంకటేష్ ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు.

* **బస్తి అభివృద్ధి కి చంద్రారెడ్డి చేస్తున్న సేవలు ఎనలేనివి..సీనియర్ నేత శ్రీనివాస్ రెడ్డి**

పాపిరెడ్డి నగర్ బస్తి లోని ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు తెలుసుకొని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్న చంద్రారెడ్డి సేవలు ఎనలేని వని పాపిరెడ్డి నగర్ బస్తీకి చెందిన సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. బస్తీలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బస్తీని ఎంతగానో అభివృద్ధి పరిచిన ఘనత చంద్రారెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. మరోమారు చంద్రారెడ్డి ని అధ్యక్షులుగా గెలిపించుకోవాలని ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు. ఆలోచనతో పనిచేసే నాయకులు కావాలి కానీ, ఆవేశపరులు మనకు అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ బస్తివాసులు అందుబాటులో ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్లే చంద్ర రెడ్డి నాయకత్వంలోనే బస్తి వాసులందరూ నడవాలి అనుకుంటున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ 07 న జరిగే ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి చంద్రారెడ్డిని మరోమారు అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఇంటి యజమానుల పైనే ఉందని ఆయన స్పష్టం చేశారు.. ఓటు వేసేందుకు వచ్చి ఇంటి యజమానులు స్టీరింగ్ కమిటీ ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డును తప్పక తమ వెంట తీసుకుని వచ్చి ఓటు వేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలత, మారెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపిల్‌ను ఎట్టిపరిస్థితిలోనూ.. ఇలా తినకండి

**మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో తాజా పండ్లు కీలక పాత్ర పోషిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా, కాలానుగుణంగా వచ్చే పండ్లను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే శరీరాన్ని వ్యాధులు ప్రభావితం చేయకుండా నిరోధిస్తుంది. అందువల్ల, ప్రతిరోజూ ప్రకృతి నుండి వచ్చిన కనీసం ఒక పండు తినడం మంచిది. రోజుకు ఒక ఆపిల్ తింటే ఆరోగ్యంగా ఉంటారని ప్రజలు తరచుగా చెబుతారు. అయితే, ఆపిల్ తినేటప్పుడు తప్పనిసరిగా పాటించాల్సిన కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. అవెంటో ఇప్పుడు తెలుసుకుందాం..**

## విత్తనాలు విషపూరితం..

* *అన్నింటిలో మొదటిది, ఆపిల్‌ను తినడానికి ముందు బాగా కడగాలి. కొంతమంది ఆపిల్స్‌ను ఫ్రిజ్‌లో పెడతారు. కానీ ఇది మంచిది కాదు. మీరు ఒక ఆపిల్‌ను ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే, దానిని తీసిన ఐదు నిమిషాలలోపు తినాలి, లేకుంటే ఆపిల్ పోషక విలువ తగ్గిపోతుంది. కొంతమంది ఆపిల్‌తో పాటు విత్తనాలను కూడా తింటారు. కానీ, ఇది చాలా ప్రమాదకరం. ఎందుకంటే ఆపిల్ విత్తనాలు విషపూరితమైనవని శాస్త్రవేత్తలు అంటున్నారు.*
* *నిపుణుల ప్రకారం, 40 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి 15 నుండి 175 విత్తనాలను తింటే చనిపోవచ్చు. అదేవిధంగా, పది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు 50 విత్తనాలను తింటే చనిపోవచ్చు. కాబట్టి, ఆపిల్ విత్తనాలతో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఆపిల్ తినేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ మీరు విత్తనాలను తినకూడదు.*



# అమెరికా-చైనా వాణిజ్య యుద్ధ భయాలు..

**నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు**

**312 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్**

**42 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ**

**3.38 శాతం పతనమైన ఏషియన్ పెయింట్స్**



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు నష్టాల్లో ముగిశాయి. అమెరికా–చైనాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధ భయాలు, బ్లూచిప్ కంపెనీల షేర్లలో అమ్మకాల ఒత్తిడి మార్కెట్లపై ప్రభావం చూపింది. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 312 పాయింట్లు నష్టపోయి 78,271కి పడిపోయింది. నిఫ్టీ 42 పాయింట్లు కోల్పోయి 23,696 వద్ద స్థిరపడింది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:**

అదానీ పోర్ట్స్ (1.60%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (1.20%), టాటా మోటార్స్ (0.91%), హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (0.89%), టాటా స్టీల్ (0.75%).

**టాప్ లూజర్స్:**

ఏషియన్ పెయింట్స్ (-3.38%), టైటాన్ (-3.02%), నెస్లే ఇండియా (-2.23%), హిందుస్థాన్ యూనిలీవర్ (-2.03%), ఎల్ అండ్ టీ (-1.72%).

# ఉద్యోగ కల్పన లక్ష్యంగా.. బెంగాల్‌లో రూ.50,000 కోట్ల పెట్టుబడిని ప్రకటించిన ముఖేష్ అంబానీ



**ముంబై:** ఫిబ్రవరి 5న జరిగిన పశ్చిమ బెంగాల్ పెట్టుబడి సదస్సుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముఖేష్ అంబానీ హాజరయ్యారు. "పశ్చిమ బెంగాల్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం" అని ఆయన ఆ శిఖరాగ్ర సమావేశంలో ప్రసంగించారు. " నాలెడ్జ్ ఎనకామీ యుగంలో పశ్చిమ బెంగాల్ ప్రత్యేక ప్రయోజనాలను పొందుతుంది" అని ఆయన అన్నారు.

గత 10 సంవత్సరాలలో రిలయన్స్ పెట్టుబడి 20 రెట్లు పెరిగిందని ముఖేష్ అంబానీ తెలిపారు. జియో పని తీరు గురించి మాట్లాడుతూ, "నేడు జియో నెట్‌వర్క్ పశ్చిమ బెంగాల్ జనాభాలో 100% కవర్ చేస్తుంది" అని అన్నారు. దీనితో పాటు, భారతదేశంలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలను నిర్మించే పని జరుగుతోందని, వచ్చే తొమ్మిది నెలల్లో ఏఐ-రెడీ డేటా సెంటర్ సిద్ధంగా ఉంటుందని ఆయన ప్రకటించారు.

# బంగారం ధర ఆల్ టైమ్ రికార్డు..



**న్యూఢిల్లీ:** దేశంలో బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొండెక్కుతున్న ధరలతో ఊహకు అందనంత వేగంగా సరికొత్త రికార్డులకు చేరుకుంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతోపాటు.. పెళ్లిళ్ల సీజన్ మొదలు కావడంతో బంగారం ధర శర వేగంతో దూసుకుపోతోంది. బుధవారం ఉదయం ఆల్‌టైమ్ రికార్డు ధరకు బంగారం చేరుకుంది. నమోదైన వివరాల ప్రకారం.. 24 క్యారట్ల బంగారంపై రూ. 1,040 పెరగగా, 22 క్యారట్ల బంగారంపై రూ. 950 పెరిగింది. దీంతో దేశంలో 24 క్యారట్ల బంగారం ధర రూ. 87 వేలకు చేరగా.. 22 క్యారట్ల బంగారం రూ.79,050గా నమోదైంది. ఇక కేజీ వెండి ధర రూ. 97,302గా ఉంది.

**కొనుగోలు దారుల ఆందోళన..**

బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధర, నగలు కొనుగోలు చేసే వారికి ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం ధరలు గత వారం రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. అంతేకాదు బంగారం ధర బడ్జెట్ అనంతరం మరింత భారీగా పెరిగింది. ప్రస్తుతం బంగారం ధర చరిత్రలో మొదటిసారిగా రూ. 87 వేల మార్క్‌కు చేరుకుంది. ధరల పెరుగుదల ఇలానే కంటిన్యూ అయితే.. అతి త్వరలోనే లక్ష రూపాయలు దాటడం ఖాయంగా కనిపిస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు .

ప్రధానంగా బంగారం ధరలు పెరగడానికి ముఖ్య కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెరలేపిన వాణిజ్య యుద్ధమేనని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు స్టాక్ మార్కెట్లు కూడా భారీగా పతనం అవుతున్నాయి. ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ తోడుకావడంతో బంగారం విక్రయాలు పెరుగుతున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో.. 10 గ్రాములు 24 క్యారట్ల బంగారం ధర రూ.87 వేలు ఉండగా.. 22 క్యారట్ల బంగారం రూ.79,050గా నమోదైంది. వెండి ధర నాలుగు రోజుల తరువాత పెరిగింది. బుధవారం కిలో వెండిపై రూ. వెయ్యి పెరిగి రూ. 97,302 వద్ద కొనసాగుతోంది.



# రోహిత్, కోహ్లీపైనే అందరి దృష్టి

## ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో రాణించేనా?

**తొలి వన్డేలో కీలక మార్పులు!**

**కుల్‌దీప్‌కు తుదిజట్టులో చోటు దక్కేనా?**

**ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ నుంచి బుమ్రా ఔట్**

**నేడు నాగ్‌పూర్ వేదికగా తొలివన్డే**

**భారత్-ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్**

**నాగ్‌పూర్:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహకంగా భావిస్తున్న భారత్–ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్‌కు రంగం సిద్ధమైంది. ఇరు జట్ల మధ్య తొలివన్డే గురువారం నాగ్‌పుర్? వేదికగా జరగనుంది. టీ20 సిరీస్‌ను 4–1తో నెగ్గిన టీమ్?ఇండియా వన్డేల్లో కూడా అదే ఆధిపత్యం చలాయించాలని కోరుకుంటోంది. అయితే టీ20ల కంటే భిన్నమైన బ్యాటింగ్ లైనప్‌తో వన్డేల్లో భారత జట్టు బరిలోకి దిగుతుండటం గమనార్హం. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు ఆటగాళ్ల ఫామ్, ఫిటినెస్‌పై ఈ సిరీస్ ద్వారా టీమ్‌మేనేజ్‌మెంట్ ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీపైనే ఈ సిరీస్‌లో అందరి దృష్టి నెలకొంది. గత నెలలో జరిగిన రంజీ ట్రోఫీలో కూడా ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు విఫలమయ్యారు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో కోహ్లీ, రోహిత్ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాత శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మాత్రమే వీరిద్దరూ ఆడారు. అందులో రోహిత్ రెండు అర్థశతకాలు నమోదు చేయగా, కోహ్లీ విఫలమయ్యాడు. మళ్లీ ఇప్పుడు ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోనే వీరిద్దరూ వన్డే ఫార్మాట్‌లో ఆడనున్నారు. ఇప్పటికే టీ20ల నుంచి రిటైరైన రోహిత్, కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తమ వన్డే భవిష్యత్తుపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. శుభమన్ గిల్‌తో కలిసి రోహిత్ శర్మ భారత ఇన్నింగ్స్‌ను ఆరంభించనున్నాడు. వికెట్ కీపర్ స్థానం కోసం కేఎల్? రాహుల్, రిషభ్ పంత్ మధ్య పోటీ నెలకొంది. పంత్ గైర్హాజరీలో 2023 వరల్డ్‌కప్‌లో కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు నిర్వహించాడు. మిడిల్ ఆర్డర్‌లో కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, హర్దిక్ పాండ్యా బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్ స్థానం కోసం రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ మధ్య పోటీ నెలకొంది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్



చక్రవర్తిని వన్డే జట్టులో కూడా చేర్చారు. కులదీప్, వరుణ్ చక్రవర్తి ఇద్దరిలో ఒకరికే తుదిజట్టులో చోటు దక్కవచ్చు. ఇక సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బౌలింగ్ బాధ్యతలు పంచుకోనున్నారు. బ్యాటింగ్ విభాగాన్ని పరిశీలిస్తే టీ20 సిరీస్ ఆడిన భారత జట్టుకు వన్డేల్లో ఆడనున్న భారత జట్టుకు అనేక మార్పులు ఉండగా, ఇంగ్లాండ్ మాత్రం ఒక్క జో రూట్ మినహా టీ20ల్లో ఆడిన బ్యాటర్లతోనే బరిలోకి దిగనుంది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియా, నవంబర్‌లో వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ల్లో ఇంగ్లాండ్ ఓటమిపాలైంది. వికెట్ కీపర్ జేమీ స్మిత్ గాయం కారణంగా తొలి రెండు వన్డేలకు దూరం కానున్నాడు. గురువారం మధ్యాహ్నం ఒంటి గంటా 30 నిమిషాలకు మ్యాచ్ ఆరంభం కానుంది. వెన్ను నొప్పికి గురైన స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇక అతడి ప్లేసులో ఇంగ్లాండ్‌తో 5 టీ20ల సిరీస్‌లు అద్భుతంగా రాణించిన.. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకున్నారు. ఈ మేరకు వరుణ్ చక్రవర్తిని భారత జట్టులోకి చేరుస్తూ బీసీసీఐ అధికారిక ప్రకటన చేసింది.

# ఐసీసీ ర్యాంకుల్లో నెంబర్ 2 పొజిషన్‌కు అభిషేక్

**జెట్ స్పీడ్‌లో ఏకంగా**

**38 స్థానాలు దూసుకెళ్లాడు**



**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అదరగొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్ అభిషేక్ శర్మ తాజాగా విడుదలైన ఐసీసీ ర్యాంకుల్లోనూ దూసుకెళ్లాడు. ఏకంగా 38 స్థానాలు ఎగబాకి రెండో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. తాజాగా జరిగిన ఐదో టీ20లో సెంచరీ సాధించిన ఈ యంగ్ ప్లేయర్, 829 పాయింట్లతో ఈ ర్యాంక్‌కు చేరుకున్నాడు. అయితే టాప్ పొజిషన్‌లో మాత్రం 855 పాయింట్లతో ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొనసాగుతున్నాడు. ఇక తర్వాతి స్థానాల్లో తిలక్ వర్మ (803 పాయింట్లు), ఫిల్ సాల్ట్ (798), సూర్యకుమార్ యాదవ్ (738) ఉన్నారు. ఇదిలా ఉండగా, తాజాగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా' నిలిచిన బౌలర్ వరుణ్ చక్రవర్తి కూడా ఐసీసీ ర్యాంకుల్లో టాప్ పొజిషన్‌కు చేరుకున్నాడు. మూడు స్థానాలను మెరుగుపరుచుకుని మూడో ర్యాంక్‌ను సాధించాడు. అయితే ఈ లిస్ట్‌లో వెస్టిండీస్ బౌలర్ అకీల్ హుసేన్ (707 పాయింట్లు) అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక అదిల్ రషీద్ (705), వరుణ్ చక్రవర్తి (705) పాయింట్ల పరంగా ఒకే పొజిషన్‌లో ఉన్నప్పటికీ, కొద్దిపాటి తేడాతో రషీద్ రెండు స్థానంలో నిలిచాడు. ఇక 671 పాయింట్లను సాధించిన యంగ్ క్రికెటర్ రవి బిష్ణోయ్ ఈ ర్యాంకింగ్స్‌లో నాలుగు ర్యాంకులను ఎగబాకి ఆరో ప్లేస్‌కు చేరుకున్నాడు. మరోవైపు టెస్టుల్లోనూ బ్యాటింగ్, బౌలింగ్ ర్యాంకులను తాజాగా ఐసీసీ అప్‌డేట్ చేసింది. ఈ క్రమంలో బౌలింగ్ విభాగంలో భారత స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా (908) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో బుమ్రాతో పాటు రవీంద్ర జడేజా కూడా ఉన్నాడు. 745 పాయింట్లతో జడ్డూ తొమ్మిదో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక బ్యాటర్ల విషయానికొస్తే, ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ జో రూట్ 895 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో కేవలం ఇద్దరు టీమ్‌ఇండియా బ్యాటర్లు మాత్రమే ఉండటం గమనార్హం. యశస్వి జైస్వాల్ 847 పాయింట్లతో నాలుగో ప్లేస్?ను సాధించగా, 739 పాయింట్లతో రిషభ్ పంత్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు.

# టీ20ల్లో రషీద్ ఖాన్ నయా ప్రపంచ రికార్డు

**632 వికెట్లు పడగొట్టిన**

**పిన్న వయస్కుడు**



**అఫ్గానిస్థాన్:** ప్రపంచ క్రికెట్‌లో తాజాగా ఓ అరుదైన ఘనత నమోదైంది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ చరిత్రకెక్కాడు. సౌతాఫ్రికా వేదికగా జరుగుతోన్న టీ20 లీగ్‌లో ఈ రికార్డును సాధించాడు 26 ఏళ్ల స్టార్ క్రికెటర్ . ఎంఐ కేప్‌టౌన్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రషీద్, పార్ల్ రాయల్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో టీ20ల్లో (అంతర్జాతీయ ం లీగ్‌లు) కలిపి 633 వికెట్లను పడగొట్టాడు. ఇందులో అఫ్గాన్ తరపున మాత్రమే 161 వికెట్లు తీశాడు. మిగిలిన 472 వికెట్లు డొమస్టిక్ క్రికెట్‌తో పాటు వివిధ లీగుల్లో పడగొట్టినవే కావడం విశేషం. ఇదిలా ఉండగా, 461 మ్యాచుల్లో 18.08 సగటుతోనే అత్యధిక వికెట్లను పడగొట్టి రషీద్ ఈ రికార్డును సాధించాడు. అయితే వెస్టిండీస్ మాజీ స్టార్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో 582 మ్యాచుల్లో 24.40 సగటుతో 631 వికెట్లు పడగొట్టాడు. "పదేళ్ల ముందు నేను ఈ రికార్డును సాధిస్తానని అస్సలు అనుకోలేదు. టేబుల్‌లో టాపర్‌గా నిలిచినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. డీజే (డ్వేన్ బ్రావో) టీ20ల్లో అత్యుత్తమ బౌలర్. తనను అధిగమించడాన్ని నేను ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ముమ్ముందూ కూడా ఇలానే కొనసాగేందుకు నేను ప్రయత్నిస్తాను" అని రషీద్ మ్యాచ్ తర్వాత జరిగిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. అఫ్గానిస్థాన్ జట్టులో కీలక ప్లేయర్‌గా రాణిస్తున్న రషీద్‌కు ప్రపంచవ్యాప్తంగానే కాకుండా భారత్‌లోనూ ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. 2015లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రషీద్ ఖాన్ గత 9ఏళ్లుగా తమ టీమ్‌కు ఎన్నో గొప్ప విజయాలను అందించాడు. ముఖ్యంగా తెలుగులోనూ మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నాడు. ప్రముఖ ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఇతడు చాన్నాళ్లు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పుడు గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్నాడు. గతేడాది వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. ఈ పెళ్లి వేడుకకు అఫ్గాన్ క్రికెట్ బోర్డు సీఈఓ నసీబ్ ఖాన్‌తో పాటు సీనియర్ ఆటగాళ్లు మహమ్మద్ నబీ, ముజీబ్ అర్ రెహ్మాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్ తదితరులు హాజరయ్యారు.

# కీలక నిర్ణయం తీసుకునే ఆలోచనలో రోహిత్ శర్మ

**ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ**

**ముగిశాక రిటైర్మెంట్ పై నిర్ణయం**

**సమయం కావాలని బోర్డును కోరిన రోహిత్**



**న్యూఢిల్లీ:** భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ కీలక నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చేనెలలో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిశాక రిటైర్మెంట్ పై తన నిర్ణయం ప్రకటించనున్నట్లు సమాచారం. రిటైర్మెంట్ కాకపోయినప్పటికీ, జట్టు కెప్టెన్సీ విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇప్పటికే బోర్డు ఈ దిశగా సంకేతాలు రోహిత్ కు పంపినట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టును ప్రకటించన నేపథ్యంలో ఈ విషయాలపై చర్చ జరిగినట్లు బోర్డు వర్గాల సమాచారం. తన ఫ్యూచర్ ప్లాన్ల గురించి మరింత సమయం కావాలని రోహిత్ కోరగా, బోర్డు దానికి అంగీకరించినట్లు తెలుస్తోంది. వెటరన్లు రోహిత్, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్నారు. ఇప్పటికే టీ20ల నుంచి వీరు ముగ్గురు వైదొలిగారు. 2027 వన్డే ప్రపంచకప్ ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే జట్టును రూపొందించాలని బీసీసీఐ కృత నిశ్చయంతో ఉంది. దీంతో రోహిత్ తన భవిష్యత్తు ప్రణాళికను త్వరగా తేలిస్తే, బోర్డు త్వరగా నిర్ణయం తేల్చుకునే అవకాశముంది. ఇక రోహిత్ వారసునిగా చాలామంది పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందరికంటే మిన్నగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను రెండు ఫార్మాట్లలోనూ కెప్టెన్ గా చేయాలని భావించినా అతని ఫిట్ నెస్ లెవల్ జట్టును ఆందోళన పరుస్తోంది. ఐదు టెస్టుల సిరీస్ లాంటి సుదీర్ఘ టోర్నీకి తను నాయకత్వం వహించగలడా..? అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. దీంతో బోర్డు మరిన్ని ప్రత్యామ్నాయాలపై ఫోకస్ పెట్టింది. బుమ్రా తర్వాత బోర్డు యువ ప్లేయర్ శుభమాన్ గిల్ పేరును పరిశీలిస్తోంది. అయితే అతడి ఫామ్ కలవరపరుస్తోంది. ఇటీవల ఆస్ట్రేలియా టూర్లో రీ ఎంట్రీ ఇచ్చిన గిల్ ఘోరంగా విఫలమయ్యాడు. తననుతాను నిరూపించుకున్నట్లయితేనే కెప్టెన్సీ దక్కే అవకాశముంది. గిల్ తర్వత విధ్వంసక వికెట్ కీపర్ రిషభ్ పంత్, కుర్ర ఓపెనర్ యశస్వి జైస్వాల్ పై బోర్డు ఫోకస్ పెట్టింది. జైస్వాల్ వన్డేల్లో నిరూపించుకోవాల్సి ఉంది. టెస్టుల్లో ఇప్పటికే తన సత్తా చాటాడు. రోహిత్ రిటైర్ అయితే, అతని వారసుడిగా వన్డేల్లో జైస్వాల్ ఆడుతాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో యుక్త వయసులోనే పగ్గాలు అప్పగించి, బోర్డు సాహసం చేస్తుందా అనేది చూడాలి. ఇక పంత్.. నిలకడలేమి అతనికి మైనస్ గా మారే అవకాశముంది. పరిస్థితులతో సంబంధం లేకుండా ఇష్టం వచ్చినట్లు ఆడే పంత్ ను నమ్మి ఇంత పెద్ద బాధ్యత అప్పగించడంపై బోర్డు మల్లగుల్లాలు పడుతుంది. ఏదేమైనా ఐసీసీ చాంపియన్స్ టోర్నీ తర్వాత టీమిండియా కొత్త కెప్టెన్ పై అవగాహన వచ్చే అవకాశముంది.

# నడుమందాలతో మతిపోగొట్టేస్తోన్న సొగసరి..

టాకీస్: సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది నభా నటేష్. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా నభా షేర్ చేసిన సారీ ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. పింక్ సారీలో వయ్యారాలతో మతిపోగొట్టేలా కనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. చీరకట్టులో కుర్రాళ్లకు మెంటలెక్కిస్తోంది ఈ అమ్మడు. ప్రస్తుతం నభా షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నన్ను దోచుకుందు వటే సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది నభా. మొదటి చిత్రంతోనే యూత్ ఆడియన్స్ మనసు దోచుకుంది. గ్లామర్, యాక్టింగ్ పరంగా వెండితెరపై మాయ చేసింది నభా. ఆ తర్వాత రామ్ పోతినేని సరసన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టేసింది. డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ సినిమాతో నభా ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. దీంతో ఒక్కసారిగా ఇండస్ట్రీలో నభా పేరు మారుమోగింది. ఆ తర్వాత యాక్సిడెంట్ కారణంగా కొన్నాళ్లు సినిమాలకు దూరమైన నభా.. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇచ్చింది.




## హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న పుష్ప-2



టాకీస్: 'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయులు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. సినిమా టికెట్‌లు ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.

## అలనాటి సినీ నటి పుష్పలత కన్నుమూత

టాకీస్: సినీ పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. అలనాటి నటి పుష్పలత కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. 87 ఏళ్ల పుష్పలత నిన్న రాత్రి చెన్నైలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. తమిళనాడులోని కోయంబత్తూర్ సమీపంలోని మెట్టుపాళ్యంకు చెందిన ఆమె.. 1955లో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కిన 'చెరపకురా చెడేవు' చిత్రం ద్వారా తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం అయ్యారు. భాషతో సంబంధం లేకుండా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో 100కు పైగా సినిమాల్లో ఆమె నటించారు. ప్రముఖ నటులు ఎంజీఆర్, శివాజీ గణేషన్, జెమినీ గణేషన్, జైశంకర్ ల సినిమాల్లో నటించారు. తెలుగులో ఎన్నో చిత్రాలలో ఆమె నటించి ప్రేక్షకులను అలరించారు.



## త్వరలో ప్రేక్షకుల ముందుకు 'మంగళవారం-2'

టాకీస్: గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన "మంగళవారం" సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా, బతికున్నాడా? అసలు ఈ మిస్టరీ ఏంటి అనేది 'మంగళవారం' కథ.





## ఒక్క కిస్ కోసం 37 టేక్‌లు

టాకీస్: సినిమా కోసం నటీనటులు పడే కష్టం అంతా ఇంతా కాదు. ఎవరికి వారు తమ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలనే తాపత్రయంతో ప్రతి షాక్ కోసం ఎంతో శ్రమిస్తూ ఉంటారు. మూవీ విషయానికి వస్తే యాక్షన్ సీన్స్, సాంగ్స్ ఒక ఎత్తు అయితే.. రొమాంటిక్ సీన్స్ మరో ఎత్తు. ప్రెజెంట్ డేస్ లో రొమాంటిక్ సీన్స్ సినిమాపై ఎంత ఎఫెక్ట్ చూపిస్తాయో అందరికీ తెలిసిన విషయమే. ఇక నటీనటులు కూడా రొమాంటిక్ సీన్స్ విషయాల్లో కొంచెం అప్డేట్ అవుతూనే ఉంటున్నారు. ఒకప్పుడు రొమాన్స్ అంటే పూలు, కొండలు, పక్షులు ఇలా చూపించేవారు. కానీ ఇప్పుడు ముద్దు సీన్లలో కూడా రెచ్చిపోయి నటించేస్తున్నారు. అయితే ఓ యంగ్ స్టార్ హీరో మాత్రం ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవడం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. అతనే బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్. కార్తీక ఆర్యన్ నటించిన సినిమాల్లో కాంచీ ది అన్‌బ్రేకబుల్ అనే మూవీ ఒకటి. మిష్టి ఈ మూవీలో హీరోయిన్‌గా నటించింది. సుభాష్ ఘాయ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2014లో రిలీజ్ అయ్యింది. దిగ్గజ నటులు మిథున్ చక్రవర్తి, రిషి కపూర్ కూడా ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో అలరించలేకపోయింది. ఇక రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ యంగ్ హీరో ఈ మూవీ విషగేశాల గురించి నోరువిప్పాడు. కాంచీ మూవీ షూటింగ్ లోని ఓ ముద్దు సీన్ కోసం బాగా ఇబ్బందిపడ్డానని కార్తీక ఆర్యన్ చెప్పారు. డైరెక్టర్ ప్యాషనేట్ కిస్ కావాలని చెప్పారట.. కానీ తనకు కిస్ సీన్స్ లో యాక్ట్ చేసిన అనుభవం లేకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొన్నానని తెలిపారు. సీన్ విషయంలో డైరెక్టర్ కాంప్రమైజ్ కాకపోవడంతో.. ఆ ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఒకానొక సిచ్యుయేషన్ లో.. డైరెక్టర్ ని ముద్దు ఎలా పెట్టాలో కాస్త చూపిస్తారా అని అడగాలని కూడా అనుకున్నానాన్నారు. అంతే కాకుండా కిస్సింగ్ సీన్‌లో మిష్టి కావాలనే తప్పులు చేసి ఉండొచ్చని కార్తీక్ సరదాగా జోక్ చేశారు. ఇక ఇప్పటికే కార్తీక్ ఆర్యన్ నటించిన సోనుకే టిటుకి స్వీటీ, లుకా చుప్పి, భూల్ భులయ్యా 2 లాంటి చిత్రాలు బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నాడు ఈ యంగ్ హీరో.

## కుంభమేళాలో టాలీవుడ్ బ్యూటీ

### త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించిన సంయుక్త మీనన్

టాకీస్: ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా టాలీవుడ్ బ్యూటీ సంయుక్త మీనన్ కూడా త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించింది. పుణ్య స్నానం ఆచరించిన ఫొటోను సోషల్ మీడియాలో సంయుక్త మీనన్ పంచుకుంది. జీవితానికి మించిన విశాలతను మనం చూసినప్పుడు... జీవితం తన అర్థమేమిటో వెల్లడిస్తుందని సంయుక్త పోస్ట్ చేసింది. కుంభమేళాలో పవిత్ర గంగా నదిలో స్నానం చేస్తున్నప్పుడు తన మనసు మరింత తేలికపడిందని తెలిపింది. సినిమాల విషయానికి వస్తే... తొలిసారి హీరోయిన్ సెంట్రిక్ మూవీలో సంయుక్త నటిస్తోంది. ఈ సినిమాకు రానా దగ్గుబాటి క్లాప్ కొట్టారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.